# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

మంగళవారం 04 అక్టోబర్ 2022


## అమ్మవారిని దర్శించుకున్న పొలిట్‌బ్యూరో సభ్యుడు శ్రీనివాసుల రెడ్డి



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త :**

ప్రొద్దుటూరులో ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవి ఆలయంలో సోమవారం శ్రీ మహిషాసుర మర్ధిని అలంకారంలో దేదీప్యమానంగా వెలిగొందుదుతున్న అమ్మవారిని టిడిపి కడప పార్లమెంటు అభ్యర్థి శ్రీనివాసరెడ్డి ప్రొద్దుటూరు నియోజకవర్గ ఇన్చార్జ్ జీవి ప్రవీణ్ కుమార్ రెడ్డి రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు రాజంపేట తెలుగు యువత పార్లమెంటు అధ్యక్షుడు నవీన్ కుమార్ రెడ్డి తెలుగు యువత పట్టణ అధ్యక్షుడు భరత్ కుమార్ రెడ్డిలు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీని వాసుల రెడ్డి మీడియాతో మాట్లాడుతూ ఎంతో ప్రాముఖ్యత కలిగిన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందని అలాగే రాష్ట్రంలో ఉన్న ప్రజలు సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్య ఆరోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సభ సభ్యులు తెదేపా నాయకులకు సాదర స్వాగతం పలికారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆత్మహత్య చసుకున్న యువ రైతు

**రాజుపాళెం, అక్టోబర్ 03, ప్రభాతవార్త.**

మండల పరిధిలోని గాదెగూడూరు గ్రామంలో సోమవారం సిద్ది పక్కీరారెడ్డి (31) అనే యువరైతు పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకున్నారు. అప్పుల బాధతో సాగుచేసిన పంటపొలంలో పంటను చీడపీడలబెడదలనుండి రక్షి ంచుకొనుటకు తెచ్చుఉకున్న పురుగల మందు సేవించి మృతిచెందాడు. ఈ విషయంపై రాజుపాళెం పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతిడికి భార్య ఉన్నారు. అనా దినుండి తాను బ్రతుకుతూ నలుగురిని బ్రతికిస్తూ అందరి ఆకలి తీర్చుటకు వ్యవసాయంనే నమ్ముకున్న రైతన్నకు ఇటీవల వ్యవసాయం భారం అవుతున్నదనటానికి ఇలాంటి ఆత్మహత్యలు ఋజువు కాదా?



పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న రైతు పక్కీరారెడ్డి



దసరా ఉత్సవాల్లో భాగంగా బద్వేలులో సోమవారం మహిషాసుర మర్దని దేవి జగన్మోహిని అలంకారంలో అమ్మవారు



దసరా ఉత్సవాల్లో భాగంగా ప్రొద్దుటూరులో అమ్మవారి శాలలో సోమవారం మహిషాసుర మర్దని అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చిన అమ్మవారు.

## జగనన్న ప్రభుత్వంలో మైనార్టీల సంక్షేమానికి, అభివృద్ధికి పెద్దపీట

### ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా

**కడప, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**

జగనన్న ప్రభుత్వం లోనే మైనారిటీల సంక్షేమం, అభివృద్ధికి పెద్ద పీఠ, మైనారిటీ, పేద బడుగుబాలహీన వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలను తెలుసుకొని లబ్ది పొందాలని ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ అన్నారు. సోమవారం నగరంలోని 35వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ షేక్ షంషేర్ బాషా ఆధ్వర్యంలో నకాష్ -2వ సచివాలయం పరిధిలోని నకాష్, కేజర్ మసీదు వీధి, గోపాల్ స్వామి గుడి వీధి, మకాం గడ్డ వీధి పలు ప్రాంతాలలో పర్యటన. 43 వ రోజున "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం ఉపముఖ్య మంత్రి ఎస్.బి. అంజాద్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ధి సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు రెఫర్ చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం



పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగా ప్రజలకు చేరుతున్నాయని.. ఉపముఖ్యమంత్రి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు సంతృప్త స్థాయిలో అందడం.. జగన్ మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు అద్దం పడుతోందన్నారు. కార్యక్రమంలో ప్రతి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తోన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై లబ్దిదారుల మనోభావాలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితో పాటు 35వ డివిజన్ కార్పొరేటర్ షేక్ షంషేర్ బాషా, వైఎస్ ఆర్సిపి యువ నాయకులు అహమ్మద్ బాషా, అల్లాబకష్, వైకాపా నగర మైనారిటీ అధ్యక్షులు షఫీ, వైకాపా నాయకులు, నాయకురాళ్లు, వివిధ కార్పొరేషన్ ల ఛైర్మన్‌లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిషాసుర మర్దనీ దేవి అలంకారంలో వాసవీ మాత



ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఉభయదాతలు.

**బద్వేలు అర్బన్, అక్టోబరు 03 ప్రభాతవార్త :**

దసరా శరన్నరాత్రుల మహోత్సవాలలో భాగంగా ఎనిమిదవ రోజు సోమవారం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కె.వి.సుబ్బారావు, వైస్ ప్రెసిడెంట్లు దర్శి వెంకటేశ్వర్లు, మునగా చలమయ్య, సెక్రటరి కొలిశెట్టి నాగరాజ, ట్రెజరర్ ఇమ్మడిశెట్టి చంద్రశేఖర్‌తో పాటు పలువురు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారికి వైభవోపేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం కన్యకా పరమేశ్వరీ అమ్మవారికి పంచామృతాభిషేకం, కలశోత్సవము, బిందెసేవ, చండీ పారాయణం, భాగవతము, రుద్రాభిషేకంతో పాటు పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి శ్రీ మహిషాసుర మర్ధనీ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఉభయదాతలు మెంటా ప్రసన్న కుమార్, సతీమణి ఉషారాణి, మల్లేముల నారాయణ, సతీమణి సుభాషిణి కుటుంబ సభ్యులకు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఉత్సవాలలో భక్తాదులందరూ పాల్గొని కాయా కర్పూరం సమర్పించుకొని వారి మొక్కులు తీర్చుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు, ఆర్యవైశ్య వర్తక సంఘం, యువజన సంఘం, మహిళా మండలి కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## కేరళకు చెందిన ఇద్దరు అంతర్రాష్ట్ర స్మగ్లర్లు అరెస్టు

### - మరో వ్యక్తి పరారీ : ప్రత్యేక బృందాలతో గాలింపు - 11.6 కిలోల గంజాయి, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం - గంజాయి విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం

### - విలేకరుల సమావేశంలో ఎస్పీ అన్బురాజన్



**కడప క్రైం, అక్టోబరు 3, ప్రభాతవార్త:**

గంజాయి విక్రయించే కేరళకు చెందిన ఇద్దరు అంతరాష్ట్ర స్మగ్లర్లను కడప పోలీసులు అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిపారు. వారి వద్ద నుంచి 1.6 కిలోల గంజాయి, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వివరించారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు అతని కోసం ప్రత్యేక బృందాలతో ముమ్మరంగా గాలింపు చేపట్టినట్లు ఆయన తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలోని పెన్నార్ కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్పీ ఈ గంజాయి అక్రమ రవాణాకు పాల్పడిన ముఠాకు సంబంధించిన వివరాలు వివరించారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలైన గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై దృష్టి సారించాలని సిబ్బందిని ఆదేశించడం జరిగిందన్నారు. తన ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ తుషార్ దూడి ఆధ్వర్యంలో కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి పర్యవేక్షణలో ఒంటిమిట్ట ఇన్‌ఛార్జి సీఐ అశోక్‌రెడ్డి, సిద్దవటం ఎస్సై తులసీ నాగప్రసాద్ వారి సిబ్బందికి రాబడిన సమాచారం మేరకు ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటల ప్రాంతంలో కడప-రాజంపేట మార్గంలో సిద్దవటం మండలం కనుమలోపల్లి వద్ద అక్రమ రవాణా చేస్తున్న ఇద్దరు అంతరాష్ట్ర స్మగ్లర్లను అరెస్టు చేయడం జరిగిందన్నారు. అరెస్టు అయిన వారిలో కేరళ రాష్ట్రం పాలక్కాడ్‌కు చెందిన అబ్దుల్ నసీం, అజ్మల్ అనే ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేయడం జరిగిందన్నారు. మరో వ్యక్తి పరారీలో ఉన్నాడని అతని కోసం గాలిస్తునాఇ్నమన్నారు. వీరి వద్ద నుంచి గంజాయితో పాటు ఫోన్లు స్వాధీనం చేసుకున్నామన్నారు. డీఎస్పీ సీఐ పట్టుబడిన వారిని విచారించగా రాజమహేంద్రవరంలో ఓ వ్యక్తి వద్ద నుంచి గంజాయి కొనుగోలు చేసి సిద్దవటం, కనుమలోపల్లె మీదుగా జిల్లాలోని పలు ప్రాంతాలకు తరలించి డబ్బు సంపాదిస్తున్నట్లు వెల్లడైందన్నారు. ప్రజలు అక్రమ రవాణా, వినియోగించే వారి వివరాలను సంబంధిత పోలీసులకు గాను, తన మొబైల్ నెంబరు 944 0796900కు గాని తెలపాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. గంజాయికి అలవాటు పడ్డ వారిని తిరిగి మామూలు మనుషులుగా మార్చి పునరావాస కేంద్రాలకు తరలిస్తామని ఎస్పీ తెలిపారు. ఈ అంతర్రాష్ట్ర స్మగ్లర్లను అరెస్టు చేయడంలో ప్రతిభ కనబరిచిన ఏఎస్పీ తుషార్‌దూడి, డీఎస్పీ వెంకట శివారెడ్డి, సీఐ అశోక్‌రెడ్డి, ఎస్సై తులసీ నాగప్రసాద్, సిబ్బందిని అభినందించడంతో పాటు వారికి రిఆవార్డులు అందించడం జరుగుతుందన్నారు. విలేకరుల సమావేశంలో అదనపు ఎస్పీ, డీఎస్పీ వారి సిబ్బంది పాల్గొన్నారు.

### అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధే

## వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వ ధ్యేయం

### ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**

వికేంద్రీకరణను అడ్డుకుని రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల సమాన అభివృద్ధికి ఆటంకం కల్గిస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు, పెత్తం దారుల ఆలోచనలు మారాలని వైఎస్ఆర్ సిపి రాయచోటి అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. కొంతమంది పెత్తందారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు వాళ్ళ సొంత ప్రయోజనాల కోసం మూడు పంటలు పండే భూములలో రాజధాని అను పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ముందుగానే భూములు కొనుగోలు చేసుకుని రైతుల పేరుతో డ్రామాలాడుతూ, వాళ్ళ స్వ ప్రయోజనాల కోసం రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాలు అభివృద్ధి చెందకూడదన్న దురుద్దేశ్యంతో అన్ని ప్రాంతాల అభివృద్ధిని అడ్డుకుంటున్న వీరికి ప్రజలు బుద్దిచెప్పాలని ఆయన కోరారు .ఒకే ప్రాంతంలో అభివృద్ధి కేంద్రీకృతమయిఒక సారి మనం దెబ్బతిన్నాం. హైదారాబాద్ లో 1956 వ సంవత్సరం నుంచి రాష్ట్రానికి సంబంధించిన ప్రతి పెట్టుబడిని పెట్టిన తరువాత అక్కడ ప్రత్యేక వాదం వచ్చి మనం ఏరకంగా నష్టపోయామో చూసామన్నారు. అలాంటివి భవిష్యత్తులో జరగకూడదని, అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలన్నదే వైఎస్ఆర్ సిపి ధ్యేయమన్నారు. ఒక ప్రాంత అభివృద్ధిని అడ్డుకునే ఆలోచన తమకు ఎవ్వరికీ లేదన్నారు. వాళ్ళు డ్రామాలు ఆడకుండా నిజాలు చెప్పాలన్నారు.పచ్చని పంటలు, పొలాలు పెట్టుకునే ఆ ప్రాంతంలోని సుమారు ముప్పై ఐదు వేల ఎకరాలలో పంటలు పెట్టుకోనీయకుండా రియల్ ఎస్టేట్ డ్రామాలు ఆడి గత ప్రభుత్వంలో రూ 12,500 కోట్లు ఖర్చు పెట్టి తాత్కాలిక భవనాల నిర్మాణాలు నిర్మించి ఆ తాత్కాలిక భవనాలకు అడుగుకు రూ 10 వేలు,15 వేలుమేర ఖర్చు పెట్టి దోచుకున్నారన్నారు. ఈ రోజు ఢిల్లీలో పార్లమెంటరీ స్థాన్ అత్యద్భుతంగా భవనాన్ని రూ1200 కోట్లకు కడితే, అమరావతిలో తాత్కాలిక సచివాలయం, అసెంబ్లీల నిర్మాణాల కోసం సుమారుగా రూ 6 వేల కోట్లుకు పైగా ఖర్చు పెట్టడం ఎంత దోపిడీ జరిగిందో ఆలోచన చేస్తే బాధేస్తుందన్నారు. ఆ 12 వేల కోట్ల రూపాయలును విశాఖ పట్టణంలో ఖర్చు పెట్టి ఉంటే ఈ రోజు రాష్ట్రానికి అధిక ఆదాయం వచ్చి వుండేదన్నారు. కొంతమంది స్వార్థ పరులు ఈ రాష్ట్రానికి రాజధాని నిర్మాణం ఎక్కడ అని మాట్లాడుతున్నారన్నారు. విశాఖ పట్టణంలో రాజధానిని ఏర్పాటు చేస్తామంటుంటే ఎందుకు అడ్డుకుంటున్నారో సమాధానం చెప్పాలన్నారు. రూ 12 వేల కోట్లు అమరావతిలో ఖర్చు పెట్టినా చిన్న టీ హెూటల్ కూడా లేని ఆ ప్రాంతంలో ఈ ప్రభుత్వంలో రూ 20 వేల కోట్లను ఖర్చు పెట్టినా కూడా నిర్మాణ వ్యయాలు పెరిగిన నేపథ్యంలో ఎటువంటి పెట్టుబడులు కానీ ఏవీరావనేది స్పష్టం అయిందన్నారు. అయినా కొంతమంది రాజకీయ



డ్రామా ఆడుతున్నారన్నారు. దేశంలోని టాప్ 10 నగరాలలో అత్యధిక ఆదాయం వచ్చే ప్రాంతంగా విశాఖపట్టణం ఉందని, అటువంటి నగరానికి ఇది కూడా తోడయి వుంటే, రాష్ట్రానికి మంచి రాజధాని ఏర్పాటుతో పాటు మంచి ఆదాయ వనరుగా ఉండేదన్నారు. అటువంటి అవకాశాన్ని అడుగడుగునా అడ్డుకున్న వీరిని ఎప్పటికీ రాష్ట్ర ప్రజలు క్షమించరన్నారు. పెట్టుబడి దారులు, పెత్తందారులు కోట్ల రూపాయలు కుమ్మరిస్తూ, విరాళాలు సేకరించి ఆట పాటలతో, ఆర్భాటాలుతో వాళ్ళు చేస్తున్న పాదయాత్ర నిజంగా వారు సిగ్గుపడాలన్నారు. ఈ నెల 5న వికేంద్రీకరణకు మద్దతుగా ఆలయాలలో ప్రత్యేక పూజలు రాష్ట్ర వికేంద్రీకరణకు మద్దతుగా ఈ నెల 5 తేదీన విజయదశమి నాడు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోని ఆలయాలలో పార్టీ ఆదేశాల మేరకు ప్రత్యేక పూజలు నిర్వహించాలని శ్రీకాంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. అన్ని నియోజకవర్గాలలో పూజలు నిర్వహించాలని జిల్లాలోని శాసన సభ్యులుకు ఆయన కోరారు.త్వరలో జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజక వర్గాలతో ఒక రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఏర్పాటుచేయనున్నట్లు ఆయన తెలిపారు.పరిపాలన రాజధానిగా విశాఖపట్టణాన్ని సీఎం జగన్ చెప్పినప్పుడు చేసుకునివున్నింటే ఈ వేళకు అత్యద్భుతంగా రూపుదిద్దుకుని ఉండదన్నారు. దానిని అడ్డుకునింది ఎవరు? కోట్లు కోట్లు ఖర్చులు పెట్టి రియల్ ఎస్టేట్ వ్యాపారుల చేత చందాలు వేయిస్తున్న దుర్మార్గులెవరు ?అన్న అంశాలు బయటకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. అమరావతితో సహా అన్ని ప్రాంతాల అభివృద్ధిని అజెండాగా తీసుకోవాలని సూచించారు. ఈ ప్రభుత్వం ఎప్పుడూ బేషజాలకు పోదన్నారు.ప్రజలకు, భవిష్యత్ తరాలకు మంచి చేయాలన్న ఆలోచన చేస్తుందన్నారు.ఆ సమాచారాన్ని ప్రజలకు చేరనీయకుండా ఎల్లోమీడియా ఆడుతున్న డ్రామాలను ఏ ఒక్కరూ నమ్మవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.విజయదశమి రోజున వికేంద్రీకరణకు మద్దతుగా పూజలు చేయాలని శ్రీకాంత్ రెడ్డి కోరారు.

## పెరిగిపోతున్న భూకబ్జాలు

### పట్టించుకోవాలని ఉన్నతాధికారులకు ఫిర్యాదులు

**రైల్వేకోడూరు, అక్టోబరు ప్రభాతవార్త**

రైల్వేకోడూరు మండలంలో ఇటీవల భూకబ్జాలు విఫరీతంగా పెరిగిపోయాయని, కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు బినామి పేర్లతో భూదందాలు నిర్వహిస్తున్నారని, వీటిపై జిల్లా పోలీసులు, కలెక్టర్‌కు విన్నవిస్తున్నారు. ఇటీవల కాలంలో కొంతమంది భూకబ్జాదారులు అధిక ఆదాయాలను సంపాదించాలనే ఉద్దేశ్యంతో పలు రకాల భూదందాలు నిర్వహించి పూర్తి స్థాయిలో డబ్బులు కట్టినట్లు ప్రచారాలు నిర్వహించి ఎట్టకేలకు ఆ భూమిని కాజేయాలనే ఉద్దేశ్యంతో కొంతమంది అగ్ర నేతల పేర్లు చెప్పుకొని భూదందాలు నిర్వహిస్తున్నారని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఇటీవల ఒక భూదంద విషయం వెలుగులోకి వచ్చింది. ఇందులో భాగంగా 2005 నందు 5.16 సెంట్ల స్థలాన్ని 1/3 వంతుగా స్థలాన్ని అప్పట్లో కొంతమంది వ్యక్తుల వద్ద నుండి కోర్టు ద్వారా భూమికి నగదు చెల్లించి అగ్రిమెంట్లను సంపాధించిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అయితే అమ్మిన ఇద్దరు వ్యక్తులు ఆకస్మికంగా మృతి చెందడంతో అప్పట్లో కొన్న కొంతమంది భూయజమానులు ఈ స్థలంతో ఇప్పుడేమి పని ఉండాదనే ఉద్దేశ్యంతో నిర్లక్ష్యం చేయడంతో ఇటీవల కోడూరులో అగ్ర నాయకుల పేర్లు చెప్పుకొని భూదందాలు నిర్వహించి ఇదే స్థలాన్ని కొన్నాం, మాదే రాజ్యం, మాదే స్థలం అనే నినాదంతో కోడూరు పట్టణంలో సంచలనాలకు తావిస్తోంది. అయితే పూర్తి స్థాయిలో ఇటీవల భూకబ్జాలు చేస్తున్న వారి మాటల్లో వాస్తవాలు లేవని, దీనిపై 2005లో నగదు చెల్లించి కోర్టు ద్వారా సాయం పొందే వ్యక్తులు దీనిపై విచారణ చేపట్టారు. అయితే పూర్తిస్థాయిలో ఈ వివరాలన్ని అన్నమయ్య జిల్లా కలెక్టర్‌కు త్వరలోనే విన్నవించి అందుకు సంబంధించిన కోర్టు వ్యవహారంలో యదాతథ స్థితి ఆర్డర్ ఉందని, వాస్తవంగా 2005లో నగదు చెల్లించిన వారికే పూర్తి స్థాయిలో హక్కు ఉందని రైల్వేకోడూరు పట్టణంలో ప్రచారం సాగుతోంది. ఏది ఏమైనప్పటికి 2005లో కొన్న వారికి కోర్టు నందు న్యాయం జరిగే సూచనలు మెండుగా ఉన్నాయని సంబంధిత భూ యజమానులు పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికి వాస్తవాలను త్వరలోనే అన్నమయ్య జిల్లా ఉన్నతాధికారులు వెలుగులోకి తెచ్చే అవకాశం ఉంది.

## గ్రామ పంచాయతీలు నిర్వీర్యం ..!

### సర్పంచులు గగ్గోలు..!!

**రాయచోటి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**




గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధిస్తామని ఒకపక్క ప్రభుత్వం చెబుతుండగా మరో ప్రక్క గ్రామాలలో రాజ్యాంగ బద్ధంగా ఏర్పడ్డ గ్రామపంచాయతీ పాలన వ్యవస్థ నిర్వీర్యం అవుతుందని అన్నమయ్య జిల్లాలోని సర్పంచులు గగ్గోలు పెడుతున్నారు. అన్నమయ్య జిల్లాలో 493 గ్రామ పంచాయతీలకు సర్పంచ్‌లు ఎన్నికయ్యారు. వీరిలో చాలా మంది సర్పంచ్ పదవులకు భారీగా వ్యయం చేసి గెలిచారు అయితే రాజ్యాంగబద్ధంగా ప్రజల చేత ఎన్నుకోబడి గ్రామంలో కనీసం ఒక వీధిలైటు కూడా వేయించలేని దుస్థితిలో ఉత్సవ విగ్రహాలుగా మారామని సర్పంచులు ఆవేదన చెందుతున్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ సచివాలయ వ్యవస్థకు రాజ్యాంగబద్ధంగా ఏర్పడ్డ సచివాలయ వ్యవస్థకు సమన్వయం లేకపోవడం సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసినప్పుడు పంచాయతీల అధికారాలు విధులకు సంబంధించి స్పష్టమైన విధి విధానాలు రూపొందించకపోవడం పంచాయతీ రాజ్ వ్యవస్థలో అత్యంత కీలకమైన గ్రామ పంచాయతీల పాలన కుంటు పడకుండా చూడడం వంటి జాగ్రత్తలు తీసుకోకపోవడంతో గ్రామాల్లో సచివాలయ వ్యవస్థ పంచాయతీలకు పార్లర్ వ్యవస్థగా రూపాంతరం చెంది వివిధ శాఖలకు సంబంధించిన ఉద్యోగులను సచివాలయాల్లో నియమించి వారి ద్వారా ప్రజలకు అవసరమైన సంక్షేమ పథకాలను వాలంటరీ వ్యవస్థ ద్వారా అందించడంలో ప్రజలకు కొంత ప్రయోజనం చేకూర్చున్నప్పటికీ సర్పంచులు ప్రభుత్వంపై ఆవేదన ఆవేశం వ్యక్తం చేస్తున్నారు సర్పంచులుగా తాము ఎన్నికయింది. ఎందుకని ప్రశ్నిస్తున్నారు తమ దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలను పరిష్కరించాలన్న తాము సైతం వాలంటరీలపైనే ఆధార పడాల్సి వస్తుందని వాపోతున్నారు. గతంలో లబ్ధిదారులు ఎంపిక గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామసభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేసే వారమని ఈ పద్ధతి ఒక శాస్త్రీయమైనదిగా కొనసాగుతూ వచ్చిందని చెబుతున్నారు అయితే ప్రస్తుతం లబ్ధిదారులు ఎంపిక సైతం వాలంటీర్లతోటే చేయించడం ద్వారా ప్రభుత్వం తమ అనుకూల వ్యవస్థని ఏర్పాటు చేస్తుందని ఆరోపిస్తున్నారు ఎంతో ప్రాధాన్యత గల గ్రామపంచాయతీ వ్యవస్థ పాలనా విధానానికి చరమగీతం పాడాలని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తుందని సర్పంచులు పలువురు ఆరోపిస్తున్నారు అధికార పార్టీ ఈ వ్యవస్థను అడ్డ పెట్టుకొని తమ దాదాగిరి చేస్తుందని పలువురు సర్పంచులు విమర్శిస్తున్నారు. ఈ విధానం వల్ల లబ్ధిదారుల ఎంపికలు సైతం శాస్త్రీయత లోపిస్తుందని చెబుతున్నారు ఇదిలా ఉండగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి గ్రామపంచాయతీలకు వచ్చే నిధులను సైతం దారిమళ్లిస్తూ తమ వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికార వికేంద్రీకరణ పేరుతో పంచాయతీరాజ్ వ్యవస్థను రెండుగా విడదీశారని చెబుతున్నారు గ్రామపంచాయతీలను బలోపేతం చేసి అవసరమైన సిబ్బందిని పెంచి నిధులను సమకూర్చి గ్రామ సుపరిపాలనకు తెరతీయాల్సిన ప్రభుత్వం ఈ సచివాలయ వ్యవస్థను తీసుకువచ్చి తమ పాత్ర నామమాత్రం చేసిందని ఆవేదన చెందుతున్నారు. రాజ్యాంగబద్ధంగా ఎన్నుకోబడిన సర్పంచులు బోర్డు సభ్యుల హక్కులను కాలరాస్తున్నారని మండిపడుతున్నారు 15 ఫైనాన్స్ నిధులను 14 ఫైనాన్స్ నిధులను గ్రామపంచాయతీకి పన్నుల రూపంలో వచ్చే జనరల్ ఫండ్ నిధులను సైతం దారి మళ్లించిందని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రస్తుతం గ్రామాలలో చిన్నపాటి పనులను కూడా సమస్యలను కూడా పరిష్కరించుకునేందుకు వీలు లేకుండా చేశారని సర్పంచులు ఆరోపిస్తున్నారు. తమకు ఇచ్చే గౌరవేతనం సైతం ఏళ్ల తరబడి ఒక రూపాయి కూడా చెల్లించడం లేదని చెబుతున్నారు. తమ డిమాండ్ల సాధన కోసం వివిధ పద్ధతుల్లో ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వానికి పట్టడం లేదని ఇప్పటికే కొన్ని జిల్లాల్లో సర్పంచులు రాజీనామాలు చేయడానికి కూడా ఆలోచిస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వం సచివాలయ వ్యవస్థని గ్రామపంచాయతీ వ్యవస్థను సమన్వయం చేసి ప్రజల చేత ఎన్నుకోబడ్డ సర్పంచిగా గౌరవాన్ని అధికారాలను కాపాడాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## రైతు రాజ్యం రావాలంటే చంద్రబాబు సిఎం కావాలి

### - మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**రాయచోటి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:**



రాష్ట్రంలో రైతు రాజ్యం రావాలంటే చంద్రబాబు ముఖ్య మంత్రి కావాలని రాయచోటి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ప్రజలకు తెలియజేశారు. రాయచోటి మండలం మాధవరం పంచాయతీ రెడ్డివారిపల్లెలో సోమవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అరాచక పాలన చేస్తూ అభివృద్ధి లేకుండా చేసిందన్నారు. రైతులకు ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు, స్పిన్కర్లు, డ్రిప్ వంటి సబ్సిడీ పథకాలు సక్రమంగా అమలు చేయకపోవడం రైతులకు తీవ్ర అన్యాయం చేశారని ఆయన ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం రైతుల పాలిట శాపంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే రోజులు వచ్చాయన్నారు. వైసిపి నాయకులు చేస్తున్న ఆగడాలు అరాచకాలు ప్రజలు గమనిస్తున్నారని ఆయన అన్నారు. యువకులు, కార్యకర్తలు కష్టపడి తెలుగేదశం పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. గ్రామంలోని త్రాగు నీటి సమస్య గురించి మహిళలు ఆయనకు వివరించగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తారని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామంలో జయరామిరెడ్డి కుమార్తె అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బసిరెడ్డి, జయరామిరెడ్డి, గంగిరెడ్డి, చెన్నారెడ్డి, కృష్ణయ్య, కృష్ణ, గ్రామ ప్రజలు, తెలుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దేరు వాగు కల్వర్టర్ పనులు వేగవంతం చేయండి


వార్త III వ పేజీలో

వార్త



## సర్పంచులను భిక్షగాళ్లుగా చేసిన వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం

– ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.తులసిరెడ్డి

**వేంపల్లె, అక్టోబరు 03, ప్రభాతవార్త :**



రాష్ట్రంలో సర్పంచులను భిక్షగాళ్లుగా వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం మార్చిందని ఏపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లె లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 93, 74 రాజ్యాంగ సవరణ చట్టాల ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు తదితర స్థానిక ప్రభుత్వంకు నిధులు.. విధులు, అధికారాలు బదిలీ చేయాలి. కానీ జగన్ ప్రభుత్వం బదిలీ చేయలేదు. కేంద్ర ఆర్థిక సంఘం గ్రామ పంచాయతీలకు విడుదల చేసిన దాదాపు 7వేల కోట్లు రూపాయలను జగన్ ప్రభుత్వం దారి మళ్లించింది. దీనివలన నిధులు లేక సర్పంచులు, తదితర స్థానిక ప్రభుత్వాల ప్రజాప్రతినిధులు ఉత్సవ విగ్రహాలుగా తయారయ్యారన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు, వాలంటీర్ల వ్యవస్థ ద్వారా గ్రామ పంచాయతీలతో సహా అన్ని స్థానిక ప్రభుత్వాలు మరింత బలహీనం అయ్యాయన్నారు. వాలంటీరుకు ఉన్న గుర్తింపు, గౌరవం కూడా సర్పంచులు లేదన్నారు. పండుగపూట కూడా పప్పన్నం తినలేని పరిస్థితి రాష్ట్రంలో జగన్ ప్రభుత్వ హయాంలో పేదలకు దాపురించిందన్నారు. చౌకధరల దుకాణాల ద్వారా కందిపప్పు, చెక్కర సరఫరా లేదన్నారు.

## వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత

**వేంపల్లె, అక్టోబరు 03, ప్రభాతవార్త :**



వన్యప్రాణుల సంరక్షణ అందరి బాధ్యత అని డిప్యూటి ఫారెస్టు రేంజ్ అధికారి గుర్రప్ప అన్నారు. సోమవారం వన్యప్రాణులు వారోత్సవాల్లో భాగంగా వేంపల్లెలో అటవీ శాఖ అధికారులు ర్యాలీ నిర్వహించారు. ఇక్కడి అటవీశాఖ కార్యాలయం నుండి కడపరోడ్డు, పులివెందుల రోడ్డు వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం నాలుగురోడ్ల కూడలిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్టోబరు మొదటి వారంలో దేశమంతటా జంతు ప్రపంచ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మన చుట్టూ ఉండే జీవజాతులను సంరక్షించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యక్రమంలో మధు, రెడ్డి కుమారి, వంశీకృష్ణ, సుబ్బరాయుడు, భార్గవి, శ్రీనివాసులు, శివ మోహన్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ ఈసీ వర్ధంతి వేడుకలు

**పులివెందుల, అక్టోబరు 03, ప్రభాతవార్త :**



డాక్టర్ ఈసీ గంగిరెడ్డి ద్వితీయ వర్ధంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పులివెందులలోని లయోలా డిగ్రీ కళాశాలకు వెళ్లే మార్గంలో ఉన్న వైఎస్ కుటుంబ శ్మశాన వాటికలో డాక్టర్ ఈసీ సమాధిపై ఆయన కుమార్తె, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సతీమణి వైఎస్ భారతి, ఈసీ తనయుడు దినేష్‌రెడ్డి, ఈసీ సతీమణి వైఎస్ సుగుణమ్మ, కుటుంబ సభ్యులతో పాటు కడప ఎంపీ వైఎస్అవినాష్‌రెడ్డి, ముఖ్యమంత్రి వైఎస్ విజయ లక్ష్మి, వైఎస్ ప్రకాష్‌రెడ్డి, వైఎస్ ప్రతాప్‌రెడ్డి, వైఎస్ భాస్కర్‌రెడ్డి, వైఎస్ మనోహర్‌రెడ్డి, వైఎస్ జోసెఫ్‌రెడ్డి, వైఎస్ మదన్‌మోహన్‌రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దినేష్ నర్సింగ్ హోంలో గంగిరెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పించి ప్రత్యేక ప్రార్థనా కూటములు నిర్వహించారు.

## జోడోయాత్ర అసెంబ్లీ కోఆర్డినేటరుగా వేలూరు శ్రీనివాసరెడ్డి

**పులివెందుల రూరల్, అక్టోబరు 03, ప్రభాతవార్త :**



అఖిల భారత కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర అసెంబ్లీ కోఆర్డినేటరుగా శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు పీసీసీ చీఫ్ సాకే శైలజనాథ్ నుంచి ఆదేశాలు అందినట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత్ జోడోయాత్రకు విశేష స్పందన లభిస్తోందన్నారు. ఇప్పటి వరకు నిర్వహించిన కేరళ, తమిళనాడు రాష్ట్రాలలో ప్రజలు రాహుల్‌గాంధీకి బ్రహ్మరథం పట్టారన్నారు. దేశవ్యాప్తంగా సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కార మార్గం ఆలోచించడమే ఈ యాత్ర ముఖ్య ఉద్దేశ్యమన్నారు. బహుశా ఈనెలలో రాహుల గాంధీ ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశిస్తారని తెలిపారు. రాహుల్‌గాంధీ యాత్ర పూర్తయ్యే వరకు తాము కూడా వెన్నంటే ఉంటామని పేర్కొన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాహుల్‌గాంధీ జోడో యాత్రను విజయవంతం చేయాలని ఆయన ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## పులివెందుల మున్సిపాలిటీకి మరిన్ని అవార్డులు రావాలి

**పులివెందుల రూరల్, అక్టోబరు 03, ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేసి పులివెందుల మున్సిపాలిటీకి మరిన్ని అవార్డులు తీసుకురావాలని కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి కోరారు. సోమవారం పులివెందులలో ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిని మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఛైర్మన్ వరప్రసాద్‌లు కలిశారు. పులివెందుల మున్సిపాలిటీకి స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డు రావడం వెనక మీ కృషి ఎంతో ఉందని వారు ఆనందం వ్యక్తం చేస్తూ ఎంపీకి జ్ఞాపికను అందిం చారు. ఈ కార్యక్రమంలో పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి, కౌన్సిలరు కోడిరమణ, కిషోర్, పురుషోత్తం, డేనియల్, లక్ష్మిభార్గవి, లక్ష్మిప్రసన్న, గుల్జార్‌బేగం పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులనుఆదుకోవాలి

**కొండాపురం, అక్టోబరు 03, ప్రభాతవార్త :**



ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు నిధులు ఇచ్చి ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సుబ్బారెడ్డి అన్నారు. సోమవారం ఆయన కొండాపురంలోని ఏఐటీయూసీ మండల కార్యాలయంలో మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సంఘం సంక్షేమ నిధులను ప్రభుత్వం దారి మళ్లించిందన్నారు. కార్మికు లకు రావల్సిన పథకాలను వారికి అందించకుండా నిర్లక్ష్యం వహిస్తోందని ఆయన అన్నారు. సంక్షేమ బోర్డుకు నిధులు, భవన నిర్మాణ కార్మికులకు రావల్సిన నిధులను ఇవ్వకుండా దారి మళ్లించి అన్యాయం చేస్తోందన్నారు. దీన్ని నిరసిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేయడం జరిగిందన్నారు. నవంబరు నెలలో భవన నిర్మాణ కార్మిక సంఘం జాతీయ మహాసభలు జరుగుతున్నాయని, ఆ సభలలో ఈ అంశాన్ని మాట్లాడతామని అన్నారు. అనంతరం భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నూతన కమిటిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. మండల అధ్యక్షుడిగా వెంకట రమణ, ఉపాధ్యక్షుడిగా కొండలరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీకాంత్, సహాయ కార్యదర్శిగా నాగరాజు, కోశాధికారి దిలీప్, కమిటి సభ్యులుగా కిరణ్‌కుమార్, గురుదేవి, రామకృష్ణ, గుర్రప్పలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.చాంద్ బాషా, భవన నిర్మాణ కార్మికుల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు విద్యాసాగర్‌రెడ్డి, అంగన్వాడీ అసోసియేషన్ నాయకురాలు తారాదేవి పాల్గొన్నారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

**పులివెందుల, అక్టోబరు 03, ప్రభాతవార్త :**



పులివెందుల శిల్పారామంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. చాగలేటి టెక్స్‌టైల్స్, హ్యాండ్ లూమ్స్ వారి సహకారంతో చిత్తూరు జిల్లా బైరెడ్డి పల్లెకు చెందిన మాస్టర్ రాజేష్ బాబు శిష్య బృందంచే నృత్య ప్రదర్శనలు నిర్వహించారు. శివశివ శంభో, గాలి చిరుగాలి, తదితర పాటలకు నృత్యాలు చేశారు. కార్యక్రమంలో చాగలేటి శ్రీనివాసులు, నృత్య శిక్షకుడు రాజేష్, పరిపాలనాధికారి సుధాకర్ పాల్గొన్నారు.

## వికలాంగుల కార్యాలయంలో డాక్టర్ ఈసీ వర్ధంతి వేడుకలు

**పులివెందుల, అక్టోబరు 03, ప్రభాతవార్త :**



పులివెందులలోని వికలాంగుల కార్యాలయంలో డాక్టర్ ఈసీ గంగిరెడ్డి రెండో వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా న్విహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పులివెందుల మున్సిపల్ ఇన్‌ఛార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, ఛైర్మన్ వరప్రసాద్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది చిన్నపిల్లల, పెద్దల ప్రాణాలను కాపాడిన ప్రాణదాత గంగిరెడ్డి ఈరోజు మన మధ్య లేకపోవడం బాధాకరం అన్నారు. అనంతరం దివ్యాంగులకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వికలాంగుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు ఇ.రఘునాథరెడ్డి, బ్రదర్ రఘుకర్, ఆసుపత్రి వైద్యులు సుబ్బయ్య, మున్సిపల్ కౌన్సిలరు కాంతమ్మ, కిరణ్, ఎర్రగుడిపల్లె సాయిరాం, నెట్‌వర్క్ సభ్యులు సునీల్, బషీర్, రాజు, బాబు, కుళ్లాయప్ప పాల్గొన్నారు.

## దుర్గాదేవి అలంకరణలో అంకాలమ్మ తల్లి

**పులివెందుల రూరల్, అక్టోబరు 03, ప్రభాతవార్త :**



దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పులివెందులలోని అంకాలమ్మ ఆలయంలో వెలసిన అమ్మవారు సోమవారం సాయంత్రం భక్తాదులకు దుర్గాదేవి అలంకరణలో దర్శనమిచ్చారు.

## మహిషాసుర మర్ధిని అలంకారంలో అమ్మవారు

**వల్లూరు, అక్టోబరు 3, ప్రభాతవార్త:**



వల్లూరు మండలంలోని వల్లూరు గ్రామంలో శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయం (అమ్మవారిశాల)లో సోమవారం అమ్మవారు మహిషాసురమర్ధిని అలంకారంలో ప్రజలకు దర్శనమిచ్చారు. ఆలయంలోని మూల విరాట్‌కు ప్రత్యేక పూజలు జరిపి, అనంతరం మహిషాసుర మర్ధిని అమ్మ వారికి చెక్క బొమ్మతో కుష్మాండను తయారు చేసి అమ్మవారికి బలి ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో గ్రామ ప్రజలు అందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. తదుపరి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడం జరిగింది. కార్యక్రమంలో వల్లూరు ఆర్యవైశ్య కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## షాపులకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి : ఎస్ఐ

**బ్రహ్మంగారి మఠం, అక్టోబరు 03 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని వివిధ రకాల వ్యాపారస్తులతో లాడ్జీలు, రెస్టారెంట్లు, అన్నదాన సత్రాలు, దేవస్థానాలు, పెట్రోల్ బంకులలో ముందస్తు చర్యగా రానున్న 30 రోజుల లోపల సీసీ కెమెరాలను సంబంధిత యజమానులు ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ విద్యా సాగర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రైమ్ శాతం తగ్గించాలంటే ప్రతి ఒక్క షాపు వద్ద పోలీసుల వారి ఉత్తర్వులు పాటించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే వివిధ రకాల చోరీలు లాంటి వాటిని నివారించవచ్చని, అలాగే పుణ్య క్షేత్రం కావున చోరీలను అరికట్టే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్క షాపు యందు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని పోలీసు వారికి సహకరించాలని ఆయన తెలిపారు.

## మెయిన్ రోడ్డును బాగు చేయాలి

**పోరుమామిళ్ళ రూరల్, అక్టోబర్ 3ప్రభాతవార్త:**



పోరుమామిళ్ళ మండలం రంగసముద్రం గ్రామ పంచాయతీలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సర్కిల్ నుండి స్టేట్ బ్యాంకు వరకు గుంతలమమైన మెయిన్ రోడ్డు చూసి చూడనట్లు అధికారులు వ్యవహరిస్తున్నారని మానవహక్కుల పరిరక్షణ జాతీయ ప్రధాన కార్యదర్శి ముతాల ప్రసాద్ రావు అన్నారు. ఇప్పటికైనా అధికారులు రోడ్ల వైపు ఒకసారి చూసి మరమ్మతులు చేయించి ప్రజల కష్టాలను గమనించి రోడ్లపైన ఉన్న గుంతలను మరమ్మతులు చేయవలసినదిగా సంబంధిత అధికారులను కోరారు. వీలైనంత త్వరగా రోడ్లపై ఉన్న గుంతలను పూడ్చి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ఇలాగే రోడ్ల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఈ విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని హెచ్చరించారు.

## పంట నమోదు చేసుకున్న రైతులకు ఇ-కేవైసి

**బద్వేలు రూరల్, అక్టోబరు 03 ప్రభాతవార్త :**



మండల పరిధిలోని రైతు భరోసా కేంద్రం నందు అనంతరాజపురం (లక్ష్మీ పాళెం), అగ్రహారం గ్రామాలలో పంట నమోదు చేసుకున్న రైతులకు ఇ-కేవైసీని ఏఈవో ఓబయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పంట నమోదు చేసుకున్న రైతులు ఇ-కేవైసీ తప్పనిసరి అని, పంట నమోదు చేసినంత మాత్రాన ప్రభుత్వ పథకాలు పూర్తి స్థాయిలో అందవని, పంట నమోదు చేసుకున్న రైతులు తమ ఆధార్ నెంబర్, వేలిముద్రల ఆథెంటికేషన్ చేసుకుంటేనే పూర్తిస్థాయిలో పథకాలు లబ్ది పొందవచ్చని పేర్కొన్నారు. ఇ-కేవైసీ చేయించుకోని రైతులు వెంటనే తప్పని సరిగా చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

## మహిళలపై దాడి అమానుషం

**బద్వేలు, అక్టోబరు 03 ప్రభాతవార్త :**

శ్రీకాళహస్తి పట్టణంలో గత నెల 30న ధనలక్ష్మి అనే మహిళపై దురుసుగా ప్రవర్తించి దాడి చేసిన సీఐ పై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు గౌతమి, పట్టణ అధ్యక్షురాలు అనంతమ్మ లు సంయుక్తంగా మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అరాచకాలను ప్రభుత్వం అరికట్టలేక పోతుందని, పోలీసు వ్యవస్థ శృతిమించి ప్రవర్తిస్తున్నారని, ఆపరేషన్ చేయించుకున్న మహిళ అనే విషయం మరిచి నడి రోడ్డు పై దురుసుగా వ్యవహరించి పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్ళి ఇష్టం వచ్చినట్లు కొట్టడం దుర్మార్గమైన చర్య అని, ఈ ఘటనకు బాధ్యులైన సీఐను తక్షణమే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ మహిళా నాయకులు గోవిందమ్మ, ఆఫ్రిన్, రమాదేవి, నారాయణమ్మ, లక్ష్మీదేవి, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా సిద్దమ్మతల్లి ఆలయంలో దశరా వెడుకలు

**గోపవరం,అక్టోబర్ 3 ప్రభాతవార్త;**



మండలంలోని మడకలవారిపల్లెకు సమీపాన వెలసిన శ్రీ సిద్దమ్మతల్లి ఆలయంలో సోమవారం అంగరంగ వైభవంగా ఎనిమిదవ రోజు దశరా ఉత్సవాలను నిర్వహించారు,ప్రత్యేకాలంకరణలో భక్తులకు సిద్దమ్మతల్లి దర్శనం ఇచ్చారు.పరిసర గ్రామాలనుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై కన్నుల పండుగగా అమ్మ వారిని దర్శించుకొని ఆనందోత్సాహాలను వ్యక్తం చేసారు.అదే విదంగా భక్తుల కోర్కెలను తీర్చే శ్రీ స్దిమ్మతల్లి అమ్మ వారు ఇక్కడ దర్శనం కావడం తమ అదృషం అని పరిసర గ్రామీణులు పేర్కొంటున్నారు.సిద్దమ్మ తల్లి పేరంటాళ్లను దర్శనం చేసుకొన్న ప్రజలందూ తీర్ధ ప్రసాదాలను స్వీకరించారు.అదే విదంగా చివరి రోజున జరిగే ప్రత్యేక కార్యక్రమాలకు భక్తులు హాజరై అమ్మ వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ నిర్వాహకులు సిద్దేశ్వర ప్రసాద్,ఆయన దర్మపత్ని రాధాసుదలు పేర్కొన్నారు.

## దప్పిలేశ్వరి అమ్మవారి ఆలయంలో దసరా మహోత్సవాలు

– సాయి వసుధ ట్రస్ట్ ఛైర్మెన్ సొదరి వెంకటసుబ్బారెడ్డి



**బద్వేలు రూరల్, అక్టోబరు 03 ప్రభాతవార్త :**

మండలంలోని నక్కలగండి సమీపంలో వెలసిన శ్రీశ్రీశ్రీ దప్పిలేశ్వరి అమ్మవారి సన్నిధిలో దసరా శరన్నవరాత్రుల మహోత్సవాలను శ్రీ సాయి వసుధ ట్రస్ట్ ఛైర్మెన్ సొదరి వెంకటసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో కన్నుల పండువగా వైభవోపేతంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాలలో భాగంగా సోమవారం కడప జిల్లా చెందులూరు గ్రామానికి చెందిన రవి శంకర్, శ్రీజయ లక్ష్మీ దంపతులు అమ్మవారికి వేకువజాము నుండే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిధులుగా లీగల్ అడ్వకేట్ డి.ఎ.కృష్ణ, బ్రహ్మంగారిమఠం పీఠాధిపతి ముది మనుమడు వీరభట్లాచార్య, డా॥ బాలాగౌడ్, తిరుపతి సురేష్, ఆవుల కృష్ణ కిషోర్‌లు విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అడ్వకేట్ డి.ఎ.కృష్ణ, బ్రహ్మంగారిమఠం పీఠాధిపతి ముది మనుమడు వీరభట్లాచార్య, ట్రస్ట్ ఛైర్మెన్ సొదరి వెంకటసుబ్బారెడ్డిలు మాట్లాడుతూ దసరా నవరాత్రులు అమ్మవారి సన్నిధిలో కన్నుల పండువగా వైభవంగా నిర్వహించడంతో పాటు, అమ్మవారికి వేకువజాము నుండే పాలాభిషేకం, రుద్రాభిషేకం, హోమ కలశాలతో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని, కోరిన వారికి కొంగు బంగారమై కోర్కెలు తీర్చే అమ్మవారిగా ప్రసిద్ధిచెందారని, ప్రతి యేటా మాదిరిగానే ఈ సంవత్సరం కూడా అత్యధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి తమ మొక్కులు తీర్చుకుంటున్నట్లు పేర్కొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూలతో అలంకారాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా నవరాత్రుల సందర్భంగా రోజుకొక అలంకారంతో అమ్మవారిని విశిష్టతను వివరిస్తున్నట్లు తెలిపారు. ఈ గ్రామ చుట్టుపక్కల ప్రజలే కాకుండా అత్యధిక సంఖ్యలో ఇతర ప్రాంతాల నుండి కూడా వచ్చి అమ్మవారిని దర్శించుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అమ్మవారి సన్నిధికి శ్రీ సాయి వసుధ ట్రస్ట్ మేనేజర్ ఆరిఫ్ బాష, రవి శంకర్, రామచంద్ర, లక్ష్మీదేవి దంపతులు, స్థానిక గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకొని తీర్థ ప్రసాదాలను స్వీకరించడం జరిగిందన్నారు.

## వైసిపి పాలనలో ప్రజల తీవ్ర అసంతృప్తి

### బాదుడే బాదులో కస్తూరి



**చిట్వేలి, అక్టోబరు 3 ప్రభాతవార్త**

మూడు సంవత్సరాల నుంచి వైసిపి పాలనతో ప్రజలపై అన్నివిధాలుగా భారం మోపబడి వారు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని రైల్వేకోడూరు టిడిపి బాధ్యులు కస్తూరి విశ్వనాథ్‌నాయుడు పేర్కొన్నారు. సోమవారం చిట్వేలి మండలం చెర్లోపల్లె గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒకవైపు సంక్షేమ పథకాలంటూ, మరోవైపు నిత్యావసర వస్తువుల పైన, ఇసుక, మద్యం, విద్యుతు ఇలా అన్నింటిపై రెట్టింపు ధరలతో సామాన్యునిపై భారం మోపుతూ పథకాల నగదును తిరిగి ప్రభుత్వం లాగేసుకుంటుందని ప్రజలు విసిగి వేసారి ఉన్నారని, రానున్న ఎన్నికల్లో ప్రభుత్వం మార్పు ఖాయమని అన్నారు. ఇందులో మండల టిడిపి బాధ్యుడు కెకె చౌదరి, బాలకృష్ణయాదవ్, అనంతయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా వేడుకల్లో జగన్‌మోహన్‌రాజు



సాధుకామాక్షమ్మ ఆలయంలో ఆలయ కమిటి అమ్మవారి చిత్రపటాన్ని జగన్‌మోహన్‌రాజుకు అందజేసిన దృశ్యం

**రాజంపేట అర్బన్, అక్టోబరు 3 ప్రభాతవార్త**

శరన్నవరాత్రి వేడుకల్లో రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ సీనియర్ నేత జగన్‌మోహన్‌రాజు సోమవారం ఆలయకమిటి ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకొన్నారు. ఆలయ కమిటి సభ్యులు జగన్‌మోహన్‌రాజుకు ఘనంగా స్వాగతం పలికారు. దుర్గాష్టమి సందర్భంగా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటి సభ్యులు జగన్‌మోహన్‌రాజుకు ప్రసాదాన్ని అందజేసి సాధుకామాక్షమ్మ మూలవిరాట్ జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహన్‌రాజు మాట్లాడుతూ చెడుపై మంచి గెలుపొందినరోజు దుర్గాష్టమికి ప్రతీక అని, లోకాన్ని పాలించే జగజ్జనని ఆశీస్సులు ప్రతిఒక్కరిపై కలగాలని ఆకాంక్షించారు.

## ఎమ్మార్పీఎస్ చిన్నమండెం మండల కన్వీనర్‌గా దిబ్బల ఆంజనేయులు ఎన్నిక

**చిన్నమండెం, అక్టోబర్ 3ప్రభాతవార్త:**

బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి అభినవ అంబేద్కర్ మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు రాయచోటి నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ మనోహన్, కోకన్వీనర్ శ్రీనివాసులుల అధ్యక్షతన సోమవారం స్థానిక చిన్నమండెం మండలం కొత్తపల్లె హరిజనవాడలో మండలం ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ నిర్మాణం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ రాయచోటి నియోజకవర్గ కన్వీనర్ బండకింద మనోహర్ మాది, కోకన్వీనర్ శ్రీనివాసులు మాదిగలు మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అభిప్రాయాన్ని కోరినందున కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే తమ వైఖరిని స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు.

**నూతన కమిటీ వివరాలు :**

రాయచోటి నియోజకవర్గం చిన్నమండెం మండలం ఎమ్మార్పీఎస్ కన్వీనర్ దెబ్బల ఆంజనేయులు మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కోకనీ వ్వనర్‌గా దిబ్బల ఆంజనేయులు మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కోకన్వీనర్లుగా మల్లూరు గ్రామానికి చెందిన పాతిక హరిప్రసాద్, దేవగుడిపల్లె హరిజనవాడకు చెందిన పర్సా ఆంజనేయులును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాయచోటి మండలం రూరల్ ఇన్‌ఛార్జ్ ఆనంద్, ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్న, వేణుగోపాల్, రమేష్ బాబు, సూరి, శ్రీహరి రెడ్డి, ప్రసాద్, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా దుర్గాష్టమి వేడుకలు

**రాజుపాళెం, అక్టోబర్03, ప్రభాతవార్త.**



కొర్రపాడులోని శ్రీదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

మండల పరిధిలోని గ్రామగ్రామనా దుర్గాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. కొర్రపాడు గ్రామంలో దుర్గమ్మ ఆలయంలో దుర్గాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించటంలతోపాటు మహిళాభక్తులు పెద్దసం ఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహిళలు నిర్వహించిన హరి భజన ఎంతగానో ఆకట్టుకున్నది.పర్లపాడు గ్రామంలో శివాలయంలో అమ్మవారు మహిషాశరమర్ధినిగా దర్శనం ఇచ్చారు. ఇలా పలు గ్రామలలో దేవాలయాలలో అమ్మవారు ప్రత్యేక అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.శరన్నవరాత్రులలో దర్గాష్టమికి ప్రత్యేక ఉన్నది కావున గ్రామగ్రామాన దేవాలయాలలో అమ్మవారు ప్రత్యేక అలంకరణలతో భక్తులకు దర్శనమిచ్చారు.

## మహిషాసురమర్ధని ఆలంకారంలో దర్శనంఇచ్చిన అమ్మవారు

**ఒంటిమిట్ట, అక్టోబర్3, ప్రభాతవార్త:**



మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని కన్యకాపరమేశ్వరీ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలలో బాగంగా 8 రోజు సోమవారంసాయంత్రం ఆమ్మవారు మహిషాసురమర్ధిని ఆలంకరంలో భక్తులకు దర్శనమిచ్చారు. సోమవారం ఉదయ ం ఆమ్మ వారికి పంచామృతాభిషేకం, సమస్రనామార్చన పూజలు నిర్వహించారు. ఆనంతరం మంగళహారతి, తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. సాయంత్రం ఆమ్మవారు మహిషాసురమర్ధని ఆలంకారంలో భక్తులకు ఆభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు వల్లంకొండు వెంకటసుబ్బయ్య, వల్లంకొండు ఆంజన్‌కుమార్, బయనా వెంకట సుబ్బయ్య, సురేస్, రెంటాల హరికృష్ణ, లోకేష్, కిరణ్‌కుమార్, జక్కాహరిక్రిష్ణ, కృష్ణ, నాగసుబ్బరాయుడు, శ్రీనివాసులు, రెంటాల రాజేష్ తదితరులు పాల్గోన్నారు.

## డిగ్రీ, పీజీ ప్రవేశాలకు గడువు పొడిగింపు

**బద్వేలు, అక్టోబరు 03 ప్రభాతవార్త :**

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం, గుంటూరు వారు ఈ విద్యా సంవత్సరానికి డిగ్రీ మరియు పీజీ ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకునే గడువును ఈ నెల 10వ తేదీ వరకు పొడిగించినట్లు కళాశాల పరిపాలనాధికారి రాచపూడి సాయి కృష్ణ, దూర విద్యా అధ్యయన కేంద్రం కో-ఆర్డినేటర్, ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇంటర్మీడియేట్ ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీ కోర్సులలో డిగ్రీ ఉత్తీర్ణులైన విద్యార్థులు పీజి కోర్సులలో నేరుగా ప్రవేశం పొందవచ్చని, డిగ్రీలో బి.ఏ, బి.కామ్ కంప్యూటర్, ఎంఏ, ఎం.కామ్, లైబ్రరీ కోర్సులు, సర్టిఫికెట్ డిప్లొమా కోర్సులు కలవని, ఈ అవకాశాన్ని దూర విద్య ద్వారా డిగ్రీ, పీజి కోర్సులు చేరగోరు విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలియజేశారు. పూర్తి వివరాలకు 9440740477, 9398948182, 9440261908 నెంబర్లలో సంప్రదించాలని వారు తెలిపారు.

## మహిషాసుర మర్దినిగా శ్రీవాసవిమాత



**చిట్వేలి, అక్టోబరు 3 ప్రభాతవార్త**

దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా చిట్వేలి అమ్మవారిశాల నందు ఎనిమిదో రోజు సోమవారం శ్రీవాసవి మాత మహిషాసురమర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు చెరుకుమూడి విశ్వనాథ్‌శాస్త్రి, సహ అర్చకులు ఉదయం మూల విగ్రహానికి అభిషేకం, కుంకుమార్చన, మంగళహారతి తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదుపరి రాజా, శివప్రసాద్, నాని, సూర్య, శ్రీను, దినేష్ దితరులు అమ్మవారిని దుష్టశిక్షణకై మహిషాసురుని వధించుటలో భాగంగా దాల్చిన మహిషాసురమర్దిని అలంకారాన్ని గావించగా... పెద్దఎత్తున భక్తులు దర్శించుకున్నారు. రాత్రి సమ యంలో అష్టాదశ పూజ, కూష్మాండబలి, సామూహిక కుంకుమార్చన పూజలు నిర్వహిస్తామని ఆలయ కమిటి అధ్యక్షులు కామిశెట్టి సుబ్రమణ్యం, సభ్యులు కోటా సుధాకర్, టివి సుబ్రమణ్యం, నూతి సత్యం, ఆదూరి శ్రీనివాసులు, ఇవి శేషయ్య, బొంతల నాగేశ్వరరావు తదితరులు తెలిపారు. కార్యక్రమ నిర్వహణలో యువత ప్రధానంగా నిలిచారు.

## పాత్రికేయులకు ఇన్సూరెన్స్ కార్డుల పంపిణీ

**రాజంపేట అర్బన్, అక్టోబరు 3 ప్రభాతవార్త**



రాజంపేట పట్టణంలోని పాత్రికేయులకు శ్రీ అన్నమయ్య ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఇన్సూరెన్స్ కార్డులను సోమవారం క్లబ్ ప్రతినిధులు పంపిణీ చేశారు. స్థానిక ఎన్‌జిఒ హోంలో జరిగిన కార్యక్రమంలో పాత్రికేయులకు ఇన్సూరెన్స్ కార్డులను క్లబ్ అధ్యక్షుడు జంబు సూర్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఐసి వెంకటరెడ్డి, కార్యదర్శి భాస్కర్, కోశాధికారి పాబోలు ప్రకాష్‌తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. పాత్రికేయులతో కుటుంబ సంక్షేమం కూడ తమ లక్ష్యమ న్నారు. అనంతరం రాజంపేట డిఎస్‌పి శివభాస ్కర్‌రెడ్డిని కలిసి రాజంపేట కేం ద్రంగా పనిచేస్తున్న పాత్రికేయుల వాహనాలకు హోలోగ్రామ్‌తో కూడిన 'ప్రెస్ స్టిక్కర్'లు అందజేయాలని శ్రీ అన్నమయ్య ప్రెస్‌క్లబ్ కమిటి సభ్యులు వినతిపత్రం అందజేశారు.

## పర్యటక కేంద్రం అభివృద్ధికి కృషి చేస్తా

ఏ.పి. టూరిజం డైరెక్టర్ సాయికిషోర్ రెడ్డి



**రాజంపేట, అక్టోబర్ 3 ప్రభాతవార్త :**

నుంచి ఏ.పి.టి.డి.సి. ఛైర్మన్ వరప్రసాదరెడ్డి పాల్గొనడం ఎంతో అదృష్టమన్నారు. ఏ.పి. రాష్ట్రంలో పర్యాటక కేంద్రలా అభివృద్ధికి 11, గ్లోబల్ కంపెనీలు ముందుకు వచ్చాయన్నారు. వీటిలో స్విటిజర్లండతోపాటు, మరికొన్ని దేశాలుతో పాటు మన రాష్ట్రనికి చెందిన తిరుపతి, విశాఖలలోకూడా 100కోట్ల పెట్టుబడులతో భాగస్వామ్యంతో అభివృద్ధి చేయుటకు ముందుకు రావడం ఎంతో గర్వకారణమని ఏ.పి. టూరిజండైరెక్టర్ సాయికిశోర్ తెలిపారు. ఇదేవిధంగా రాష్ట్రంలో టూరిజం అభివృద్ధి కోసం 11గ్లోబల్ కంపెనీలు 550కోట్లు పెట్టుబడులు పెడతామని ముందుకొచ్చాయి అన్నారు. ఇందులో భాగంగా అత్యంత చూడతగిన ప్రాంతమైన గుండాలకోనను, పర్యాటక కేంద్రంగా తమ వంతు కృషి చేస్తానన్నారు. దీనికోసం ఇప్పటికే నిధులకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి, దృష్టికి, ఏ. పి. టూరిజం ఛైర్మన్ దృష్టికి తీసుకెళ్ళానని తెలిపారు. మండలంలో గుండాలకోనను పర్యాటక కేంద్రంగా మంజూరు చేయిస్తే, డైరెక్టర్ సాయికిశోర్ రెడ్డి చరిత్రలో మండలం, నియోజకవర్గం లోనేకాకుండా అన్నమయ్య, కడప, ఉమ్మడి జిల్లాలలోనే కాదు. ఏ. పి. రాష్ట్రం లోనే నిలుస్తారనే ఆలోచన లు ప్రజలందరిలో మెదలడం విశేషం. గుండాలకోనను పర్యాటక కేంద్రంగా మారుస్తారనే నమ్మకం, మండలం, నియోజకవర్గం ప్రజల్లో కలగడం విశేషం.

# పోస్టల్ సేవలు మరింత విస్తృతం

### సూపరిండెంట్ చెన్నకేశవులు

మదనపల్లె, అక్టోబర్ 3 ప్రభాతవార్త :



ప్రైవేటు సంస్థలకు దీటుగా ఎదుర్కొనేందుకు పోస్టల్ సేవలు మరింత విస్తృత పరిచేందుకు చర్యలు తీసుకొంటామని జిల్లా పోస్టల్ సూపరిండెంట్ చెన్నకేశవులు తెలిపారు. సోమవారం పట్టణంలోని ప్రధాన పోస్టల్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈస ందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ సేవింగ్స్ ఖాతాలు, రికరింగ్ డిపాజిట్లు, ఈపిఎఫ్, ఎస్ఎస్ఎ పథకాల గురించి పోస్టుమ్యాన్ ద్వారా ప్రజలకు మరింత అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకొంటామన్నారు. ఈ సేవలు అన్నింటిని అందించేందుకు ప్రజలు ఎక్కడ ఉంటే అక్కడ పోస్టుమ్యాన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సుకన్య సంవృద్ధి పథకం గురించి విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. దీంతోపాటు అన్ని పథకల సేవలు నోయువర్ పోస్టుమెన్ ద్వారా అమల్లోకి వచ్చాయన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పోస్టల్ కార్యాలయంలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో మదనపల్లె పోస్టల్ ఎస్‌పి విద్యావతి, పోస్టల్ అధికారి రమణమూర్తి, మునిశంకర్, చందన్, సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ మహిషాశురమర్థిని అలంకరణలో అమ్మవారు

మదనపల్లె, అక్టోబర్ 3 ప్రభాతవార్త :



దసరా మహోత్సవంలో భాగంగా సోమవారం శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ దేవి ఆలయంలో అమ్మవారిని శ్రీ మహిషా శురమర్థిని అలంకరణలో పూజించారు. అమ్మవారికి ఏవినాయుడు కాలనీ, కదిరి రోడ్డు ప్రాంత భక్తులు ఊరేగింపుగా మేళతాళాలతో ఊరేగింపుగా అమ్మవారికి సారె తీసుకొని గుడిలో సమర్పించి శ్రీ వాసవీ శ్రీ మహిషాశురమర్థిని అలంకరణ చేసి దర్శించుకొన్నారు. ఉదయం 6గంటలకు సుప్రపాత సేవతో ప్రారంభించి భక్తులు పూజాల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో ఆర్య వైశ్యసంఘం, మహిళా సంఘం, యువజన సంఘం, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు జరిగాయి.

# జ్ఞానాంభిక కళాశాల విద్యార్థి జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

మదనపల్లెక్రైం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:



పట్టణంలోని శ్రీ జ్ఞానాంభిక కళాశాలలోని విద్యార్థి కర్నూల్‌లో జరిగే షూటింగ్ బాల్ జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కరస్పాండెంట్ గురుప్రసాద్ తెలిపారు. కళాశాల విద్యార్థి ఎస్ఆర్ నవాజ్ ఈ క్రీడల్లో అత్యంత ప్రతిభ కనపరచి విజేతగా నిలవ డంతో ఏపి షూటింగ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కర్నూల్‌లో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ విద్యార్థిని ప్రిన్సిపాల్ రమాదేవి, శరత్ కుమార్ అభినందించారు.

# బ్లడ్‌బ్యాంకు మెడికల్ అధికారిగా డాక్టర్ అమరావతి

మదనపల్లెక్రైం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:



మదనపల్లె బ్లడ్‌బ్యాంకు మెడికల్ ఆఫీసర్‌గా డాక్టర్ అమరావతి సోమవారం బాధ్యతలుచేపట్టారు. బ్లడ్‌బ్యాంకు మెడి కల్ అఫీసర్‌గా పనిచేస్తున్న డాక్టర్ లక్ష్మి పతి బదిలీపై వెళ్ళడంతో మొలకలచెరువు పిహెచ్‌సిలో పనిచేస్తున్న డాక్టర్ అమరావతి బదిలీపై వచ్చి బ్లడ్ బ్యాంకు మెడికల్ అధికారిగా విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బ్లడ్ బ్యాంకులో క్యాం పులు ఏర్పాటు చేసి యూనిట్లును అందుబాటులో ఉంచేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు.

# వ్యక్తి ఆత్మహత్యాయత్నం

కురబలకోట, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

కుటుంబ సమస్యలతో ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన సోమవారం జరిగింది. బాధితుని కథనం మేరకు కురబలకోట మంలం తెట్టు గ్రామానికి చెందిన క్రిష్ణానాయక్ కుమారుడు భరత్‌నాయక్(35) కుటుంబ సమస్యలపై ఇంటో గొడవపడ్డాడు. తీవ్ర మనస్థాపానికి గురైన భరత్‌నాయక్ పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన కుటుంబ సభ్యులు బాధితున్ని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు బాధితున్ని ఆసుపత్రిలో చికిత్సలు అందిస్తున్నారు. ముదివేడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రైతులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు పంపిణీ

పెద్దతిప్పసముద్రం, అక్టోబర్ 3 ప్రభాతవార్త :



మండలంలోని ఆరు గ్రామ పంచాయతీల్లోని రైతులకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను సోమవారం పంపిణీ చేశారు. మండలానికి చెందిన కమ్మచెరువు, పట్టెం వాండ్లపల్లె, కందుకూరు, టి.సదుం, నవాబు కోట, తుమ్మరకుంట, వరకసువువారిపల్లె, అగ్రహారం గ్రామాలకు చెందిన రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ఎంపిపి మహమ్మద్, జడ్పిటిసి శివన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం రైతుశ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తోందని, అనంతరం 110 ట్రాన్స్‌ఫార్మర్లును పంపిణి చేశారు. రైతులు పంటలను పండించు కునేం దుకు వైఎస్ఆర్ జలకళను సిఎం జగన్‌రెడ్డి ఏర్పాటు చేశారని ఈ పథకంచే రైతులు లబ్దిపొందుతారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపిపితో పాటు జడ్పిటిసి శివన్న, గ్రామ పంచాయితీల సర్పంచ్‌లు, ఎంపి టిసిలు, రైతులు, ట్రాన్స్‌కో అదికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పాముకాటుతో మహిళకు తీవ్ర అస్వస్థత

మదనపల్లెక్రైం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:



పాముకాటుకు గురై మహిళ తీవ్ర అస్వస్థతకు గురైన జిల్లా ఆసుపత్రిలో చికిత్సపొందుతోంది. బాధితురాలి కుటుంబసభ్యుల వివరాల మేరకు రూరల్ మండలం వలసపల్లెకుచెందిన కనుమున్న భార్య కదిరమ్మ(40) పండగ సందర్భంగా ఇంటిని శుభ్రం చేసుకొంటుండగా ఇంటిలో ఓ మూలన దాగిఉన్న పాము ఈమెను కాటేసింది. బాధితురాలిని కుటుంబ సభ్యులు జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చికిత్సలు అందిస్తున్నారు.

# ఆటో బోల్తా... డ్రైవర్ మృతి

మదనపల్లెక్రైం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:



ఆటోబోల్తాపడి డ్రైవర్ మృతి చెందిన సంఘటన ఆదివారం రాత్రి రూరల్ మండలంలో చోటుచేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు పోతబోలు పంచాయతీ కురవపల్లెకు చెందిన గంగాదర్(50) ప్యాసింజర్లను తీసుకొని మదనపల్లెకు వెళ్ళాడు. తిరుగు ప్రయాణంలో మార్గమధ్యలోని ఎర్రగానిమిట్ట వద్ద ఆటో అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో గాయపడిన డ్రైవర్‌ను స్థానికులు గమనించి 108లో జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు పరిస్తితి విషమించడంతో ఆసుపత్రిలో మృతి చెందాడు. మృతునికి బార్య, ముగ్గరు పిల్లలు కలరు. రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

# మద్యం విక్రయిస్తూ ఒకరు అరెస్టు

మదనపల్లెక్రైం, అక్టోబర్ 3 ప్రభాతవార్త:

గాంధీ జయంతి రోజున వాల్మీకిపురం మండలం గండబోయనపల్లెకు చెందిన అన్సర్‌బాష(41) పట్టణంలోని ఆర్టీసి బస్టాండు వద్ద ఉన్న ఓ లాడ్జి వద్ద అక్రమమద్యాన్ని విక్రయిస్తుండగా రెండవ పట్టణ పోలీసులు పట్టుకొన్నారు. అతని వద్ద 17మద్యం బాటిళ్ళు స్వాధీనం చేసుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ మురళీక్రిష్ణ తెలిపారు.

# పెద్దేరు వాగు కల్వర్టర్ పనులు వేగవంతం చేయండి

తంబళ్లపల్లె, అక్టోబరు 3, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండల శివవార్లలోని పెద్దేరు ప్రాజెక్టు వాగు కల్వర్టు వర్షాలకు పూర్తిగా దెబ్బతినడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రెండు మాసాలకు పైగా కల్వర్టర్ మరమ్మతులు కాకపోవడంతో ములకల చెరువు వెళ్లే వాహనాలు గుండ్లపల్లి వయా దేవుల చెరువు రోడ్డు మార్గంలో సుమారు 25 కి.మీ అదనపు ప్రయాణం చేయాల్సి వస్తోంది. ఈ మధ్య కాలంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మరమ్మతు పనులు వర్షానికి దెబ్బతినడంతో పరిస్థితి షరామామూలుగా మారింది. నేడు నాలుగు చక్ర వాహనాలు సైతం వెళ్లడానికి వీలు లేకుండా పోయింది. ఈ సమస్యపై ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి సైతం తీవ్రంగా స్పందించారు. వెంటనే పనులు వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. తంబళ్లపల్లె మండలంలోని గుండ్లపల్లి పంచాయతీలోని ప్రజలు నిత్యం చౌడ సముద్రం వెళ్లాల్సి ఉంటుంది. రాకపోకలు బంద్ కావడంతో సమాన్య ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సదరు కాంట్రాక్టర్ పనులు వేగవంతం చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# శేషసాయి ఆలయంలో వైభవంగా దుర్గాష్టమి

తంబళ్లపల్లె, అక్టోబరు 3, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలోని శ్రీశేషసాయి ఆలయంలో సోమవారం సాయంత్రం దుర్గాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దసరా 8వ రోజు ఉత్సవాల సందర్భంగా ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు స్కంద మూర్తి శర్మ దుర్గామాతకు క్షీరాభిషేకం, చందన, కుంకుమార్చనలు, ధూప దీప నైవే ద్యాలు, ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు దుర్గామాతకు సమర్పించి దుర్గా మాత స్తోత్రాలు పఠించారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లెలోని సాయి భక్తులు, మహిళలు హాజరై దుర్గామాతను సుచి శుభ్రతతో పూజించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయానికి హాజరైన భక్తులు దుర్గామాత స్తోత్రాలు పఠించి తన్మ యత్వం పొం దారు. కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మెడికల్ సుధాకర్, వెంకటేష్ కుటుంబ సభ్యులు, భక్తాదులు పాల్గొన్నారు. చంద్రమౌళీశ్వర ఆలయం, తంబళ్లపల్లె శివాలయాల్లో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు.

# నల్లారి దీక్షకు భారీగా తరలిన టిడిపి నాయకులు

కలికిరి, అక్టోబర్ 3 ప్రభాతవార్త :



పీలేరు నియోజకవర్గ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్‌కుమార్ రెడ్డి సోమవారం పీలేరులో హెల్త్ యూనివర్శిటి పేరు మార్పుపై చేపట్టిన నిరాహర దీక్షకు నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి అత్యధిక సంఖ్యలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు వచ్చి కిషోర్‌కుమార్‌రెడ్డికి మద్దతుగా సంఘీభావం తెలిపారు. మండలం నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు సోమవారం ఉదయం దీక్షా ప్రాంగణంకు చేరుకొని ఆయన చేస్తున్న దీక్షకు సంఘీభావం తెలిపారు. మండలం నుంచి ప్రతి టిడిపి నాయకులు, కార్యకర్తలు దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జిల్లా ఉపాధ్యక్షులు వాసునూరి చంద్రశేఖర్, నియోజకవర్గ టిడిపి ఎస్‌సి సెల్ అధ్యక్షులు కె, ఆగస్త్యేశ్వర్, నియోజకవర్గ టిడిపి కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి అవినాష్‌రెడ్డి, రాజంపేట పార్లమెంటు ఐ టిడిపి అధ్యక్షులు కౌషిక్‌రెడ్డి, మండల టిడిపి అధ్యక్షులు నిజాముద్దీన్, మర్రికుంటపల్లె టిడిపి అధ్యక్షులు వెంకటపతి, రాజంపేట టిడిపి కురబసంఘం కన్వీనర్ బి.జనార్ధన్ గౌడ్, మైనార్టీ టిడిపి సీనియర్ నాయకులు ముస్తఫా హజరత్, చిన్నరెడ్డయ్య, శంకరయ్య, నాయకులు వాసునూరి రాజేంద్ర ప్రసాద్, టిడిపి మైనార్టీ నాయకులు మున్వర్ అలీ, మండల టిడిపి ఎస్‌టి సెల్ అధ్యక్షులు శ్రీనివాసవర్మ, సర్పంచ్‌లు ఎ.రెడ్డిరామ్, శశికళ, మాజీ జడ్పిటిసి మాలతి, కలికిరి మాజీ సర్పంచ్ అంజమ్మ, సీనియర్ నాయకులు వాటర్‌షెడ్ రవి, మండల ఎస్‌సిసెల్ నాయకులు రాంబాబు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలికిరి బాస్ కార్యవర్గం ఎంపిక

కలికిరి, అక్టోబర్ 3 ప్రభాతవార్త:





మండల భారతీయ అంబేద్కర్ సేన కార్యవర్గం ఎంపిక సోమవారం కలికిరిలో జిల్లా కన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరిగింది. కలికిరి మండల అధ్యక్షులుగా పత్తేగడ పంచాయితీకి చెందిన కపురం మల్లికార్జున, ప్రధాన కార్యదర్శిగా మునోళ్ళపల్లె పంచాయితీకి చెందిన ఆనందయ్య, ఉపాధ్యక్ష లుగా మేడికుర్తికి చెందిన సబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శిగా గంగాధర్, కార్యదర్శిగా శేఖర్, కార్యవర్గసభ్యులుగా రమణ, సతీష్‌కుమార్, వినోద్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి ఆనందయ్య మాట్లాడుతూ అంబేద్కర్ స్పూర్తితో మండలంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసిల సమస్యలపై పోరాడుతామని పేర్కొన్నారు.

# ధనలక్ష్మీ అలంకారంలో వాసవీ కన్యకాపరమేశ్వరి

బి.కొత్తకోట, అక్టోబర్ 3 ప్రభాతవార్త :



బి.కొత్తకోటలోని వివిధ ఆలయాల్లో శరన్నవరాత్రి ఉతవాలు ఘనంగా నిర్వ హిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా స్థానిక శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరీ ఆలయాల్లో అమ్మవారు ధనలక్ష్మీ అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. ఉభయ దారులైన మేడా వెంకటేష్‌రాజు కుటుంబ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు అంద జేశారు. స్థానిక షిరిడీ సాయిబాబా ఆలయంలో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాల్లో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారిని మహా మాతా గౌరీదేవీ అలంకరణలో ప్రత్యేకంగా అలంకరించారు.

# ఆకాశానంటుతున్న పూల ధరలు

### కిలో చామంతి రూ.250

మదనపల్లె, అక్టోబర్ 3 ప్రభాతవార్త :



దసరా మహోత్సవాల సందర్భంగా పూల ధరలు ఆకాశానంటుతున్నాయి. గతవారం రోజులుగా పూలధరలు గణనీ యంగా పెరిగాయి. సోమవారం పట్టణంలోని బెంగుళూరు బస్టాండు పూల మార్కెట్‌లో కిలో చామంచి పూలు రూ.200 నుంచి 250వరకు ధరలు పలికాయి. ఇదే తరహాలోనే రోజా, సన్నమల్లి, గుండు మల్లె, బంతిపూలు ధరలు కూడా పెరిగాయి. ఇక పూలదండలు ఒకొక్క దండ రూ.200నుంచి 300ల వరకు ధరలు పలికాయి. దుర్గాష్టమి, దసరా పండగలకు పూలు సామాన్యునికి అందుబాటులో లేకుండా పోతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా ధరలు పలకడం విశేషం. పూలసాగు తక్కువగా ఉండడం వల్ల పూలకు డిమాండ్ ఏర్పడిందని వ్యాపారస్తులు చెబుతున్నారు. ఇవే దరలు ఇంకా వారం రోజులు ఉంటాయన్నారు. కూరగాయల ధరలు కూడా ఆకాశానంటుతున్నాయి.

# విఆర్ఎస్ఎస్ పట్టణ అధ్యక్షులుగా పులి శ్రీనివాసులు

మదనపల్లె, అక్టోబర్ 3 ప్రభాతవార్త:



విఆర్ఎస్ఎస్ మదనపల్లె నియోజకవర్గ కమిటీని సోమవారం ఎన్నుకొన్నారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఈ ఎన్నిక జరిగింది. నియోజకవర్గ కమిటీ అధ్యక్షులుగా పులి శ్రీనివాసులు, అధికార ప్రతినిధిగా నాగినేని మల్లికార్జున, ఉపాధ్యక్షులుగా కె.శ్రీకాంత్, హరిప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా చంద్రమోహన్, సహాయకార్యదర్శులుగా కనుగొండ అశోక్, కత్తి అశోక్‌కుమార్, కార్యవర్గ సభ్యులు ఎన్నుకొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర వ్యవస్తాపకులు పొదల నరసింహులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గంపల గంగరాజు, మేకల విజయమోహన్, పులిమహాలక్ష్మి, వివిధ మండలాల నాయకులు పాల్గొన్నారు.

# శ్వాస ఉన్నంత వరకూ పేదలకు సహాయం కొనసాగిస్తా : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు అక్టోబర్ 3, ప్రభాతవార్త



తనకు శ్వాస ఉన్నంతవరకు పేదలకు సహాయాన్ని అందించే కార్యక్రమాన్ని కొనసాగిస్తూనే ఉంటానని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో పలువురికి ఆర్థిక సహాయం అందించి మరోసారి తన మానవత్వాన్ని చాటుకున్నారు ఈ సందర్భంగా మైదుకూరుకు చెందిన ఒక కళాకారుని కుమారుడు మల్లికార్జున ఉన్నత విద్య చదివించేందుకు పేదవాడు కావడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రెండు లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించి ఉన్నత విద్యను అభ్యసించేందుకు తోడ్పాటు అందించారు. వైయస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా వెన్నెముక ఆపరేషన్ చేయించుకొని ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆమెకు 20వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో తన దృష్టికి వచ్చిన సమస్యలు పరిష్కరించేందుకు ఒక అవ్వకు ప్రతి నెల 1500 రూపాయలతో ఆరు నెలల డబ్బు 9000 రూపాయలను తన సొంత నిధులతో అందించారు. 39వ వార్డులో ఆపరేషన్ చేయించుకుని ప్రతినెల 3వేల రూపాయల మందుల ఖర్చు అవుతుందని తమ కుటుంబానికి ఆర్థిక పరిస్థితి సరిగా లేని కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తన దృష్టికి తెచ్చిన ఆమెకు ఒక సంవత్సరానికి సరిపడా మందులను ఉచితంగా అందించారు. సంపాదించిన డబ్బులు నిత్యం పేదప్రజలకు ఉప యోగపడేదిగా ఉండాలని ఆకాంక్షించే వాడిని అన్నారు. శక్తి శ్వాస ఉన్నంత వరకు ఆర్థిక సహాయ సేవా కార్యక్రమాలు కొనసా గిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. తన శివ కార్యక్రమాల స్ఫూర్తిగా వైసిపి కుటుంబ సభ్యులు కూడా వారి శక్తి మేరకు పేదలకు ఆర్థిక సహాయం అందిస్తూనే ఉన్నారన్నారు. స్థానిక ప్రతి పక్ష నాయకులు మాత్రం చూసి ఓర్వలేక ప్రజలలో ఉనికి కాపాడుకోవడం కోసం తనపై అసత్యఆరోపణలు చేయడాన్ని తప్పుపట్టారు చేతనైతే వారు కూడా 10మంది పేదలకు సహాయం చేయాలని సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి అనిల్‌కుమార్, అరుణాదేవి వైసిపి సీనియర్ నాయకులు నాగేశ్వరరెడ్డి డీలర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

# గడువులోగా సభ్యత్వం నమోదు చేసుకోండి : చెన్నా

పెద్దమండ్యం అక్టోబర్ 3 ప్రభాతవార్త



సభ్యత్వ నమోదుకు ఈ నెల9 వరకూ గడువు వుందని ఈలోగా సభ్యత్వం నమోదు చేసుకోవాలని మదనపల్లె డివిజన్ టీవీ మెకానిక్‌ల సంఘం అధ్యక్షులు చెన్నకేశవ తెలిపారు. సోమవారం జరిగిన యూనియన్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ యూనియన్ల సమస్య లను మనమే పరిష్కరించుకోవాలి అన్నారు. ఈనెల 9లోపు నమోదు రుసుము చెల్లించి సభ్యత్వంను నమోదు చేసుకుని దృవీకరణపత్రాలను పొందాలన్నారు. కార్యక్రమంలో బాబ్‌జాన్, నాగేశ్వర్‌రావ్, సైదుల్లా, వాహిద్, రమేష్, బాను, చాను, నజీర్, రియాజ్‌బాషా, మస్తాన్, రెడ్డివారది, జయ పాల్‌రెడ్డి, మురళి, సయ్యద్‌బాషా, రెడ్డి, గౌస్, షాజహాన్ పాల్గొన్నారు.

# కలిచెర్లలోచల్లపల్లెపలకరింపుయాత్ర

పెద్దమండ్యం అక్టోబర్ 3 ప్రభాతవార్త



కలిచెర్లగ్రామంలోని తాటి మాకుల పల్లె, శెట్టివారిపల్లెల్లో సోమవారం చల్లపల్లె నరశింహారెడ్డి పలకరింపు యాత్రలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని స్నేహితులను, బిజెపి నాయకులను పలకరించి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో సమస్యలు, పంటలపై ప్రజలతో చర్చించి సమస్యలపై ఆరా తీశారు. కార్యక్రమంలో బి వెంకట రమణారెడ్డి, బి.రామ క్రిష్ణారెడ్డి, శివప్రసాద్, శ్రీకర్‌రెడి , కోట్లరెడ్డెప్పరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కాశి విశ్వనాధరెడ్డి, చల్లపల్లెమణి కంఠరెడ్డి, సాంబశివారెడ్డి, బొంకు ఈశ్వర్‌రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం పట్టివేత..ఇద్దరు అరెస్ట్

కడప క్రైం, అక్టోబరు 3, ప్రభాతవార్త:



కడప తాలూకా పోలీసుస్టేషన్ పరిధిలోని ఆలంఖాన్‌పల్లె బస్టాండు వద్ద గల నీళ్ల ట్యాంక్ సమీపంలో పోలీసులు సోమవారం దాడులు నిర్వహించి అక్రమ మద్యం విక్రయిస్తున్న ఇరువురిని అరెస్టు చేసినట్లు తాలూకా ఎస్సై ఎస్‌కేఎం హుసేన్ తెలిపారు. ఆయన వివరాల మేరకు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఈ దాడులు నిర్వహించామని దాడుల్లో బత్తల సుబ్బరాయుడు, చంద్రశేఖర్‌రెడ్డిలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 25 క్వార్టర్ మద్యం బాటిళ్లు, 2 ఫుల్ బాటిళ్ల స్వాధీనం చేసుకున్నామన్నారు. వీరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. దాడుల్లో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీమహిషాసుర మర్దినిదేవి అమ్మవారు

దువ్వూరు, అక్టోబరు 3, ప్రభాతవార్త:



స్థానిక కన్యకా పరమేశ్వరీ ఆలయంలో సోమవారం అమ్మవారు శ్రీమహిషాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ఆవరణంలో పంచామృతాభిషేకం, మహా ఛండీయాగం, కన్యకా పూజ, అభిషేకాలు నిర్వహించారు. ఈ పూజల్లో మండలంలోని ఆర్యవైశ్య సంఘం మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. మహిషాసుర మర్దిని అలంకారంలో ఆలయం వద్ద దున్నపోతు బలిదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

దువ్వూరు, అక్టోబరు 3, ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఎడమడక వద్ద కడప – కర్నూలు జాతీయ రహదారిపై ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో పెరుగు కృష్ణయ్య(43) అనే వ్యక్తి మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. రాజుపాళెం మండలం ఉప్పలపాడు గ్రామానికి చెందిన కృష్ణయ్య ఎడమడక సమీపంలోని కాశినాయన ఆలయంలో భజన ముగించుకొని ఇంటికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా చిత్తూరు నుంచి హైదరాబాదు పోవు ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై కేసీ రాజు తెలిపారు.

# ఉపాధ్యాయులకు జీతాలు చెల్లించకపోవడం దారుణం

### – యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్

బద్వేలు అర్బన్, అక్టోబరు 03 ప్రభాతవార్త :



రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులకు దసరా పండుగ ముందు రోజు వరకు సెప్టెంబరు నెల జీతాలు చెల్లించకపోవడం దారుణమని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్ విమర్శించారు. స్థానిక మండల విద్యా శాఖ అధికారి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి నెలా 1వ తారీఖున చెల్లించాల్సిన జీతాలు, పెన్షన్లు సకాలంలో చెల్లించడం లేదని, ప్రతి నెలా జీతాల కోసం ఉద్యోగులు ఎదురు చూడాల్సి వస్తుందన్నారు. ఇటువంటి దారుణమైన పరిస్థితి ఏ ప్రభుత్వ హయాంలో లేదని ఆరోపించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల జీతాల చెల్లింపు విషయంలో ప్రభుత్వం ప్రతి నెలా ఏదో ఒక సాకు చూపి జాప్యం చేస్తుందన్నారు. ప్రతి నెలా 1వ తేదీ రిజర్వ్ బ్యాంకు రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు సామాజిక మాధ్యమాలలో ప్రచారం చూస్తే ఉద్యోగ, ఉపాధ్యాయులను తీవ్రంగా అవమానిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ వైఖరి వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులు దసరా పండుగ చేసుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రొద్దుటూరు అక్టోబర్ 3, ప్రభాతవార్త

ప్రొద్దుటూరు నియోజకవర్గంలోని అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన ముగ్గురుకు 8,70,000 సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను ఎమ్మె ల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ నంగునూరు పల్లకి చెందిన రవి అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స నిమిత్తం 20 లక్షలు ఖర్చుచేసి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నాడన్నారు సామాన్య రైతు కూలీ అయిన అతని భార్య దిక్కుతో వైసిపి నాయకులు శంకర్ యాదవ్ ను కలిసి తన దృష్టికి తెచ్చారన్నారు తక్షణమే అన్ని వివరాలు తీసుకొని నేరుగా సీఎం జగన్‌ను కలిసి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని సీఎం నిధి ద్వారా అందించామన్నారు ఈ సందర్భంగా మనసున్న నాయకుడు సీఎం జగన్మో హన్ రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మూడు లక్షల 20 వేలు ఒకరికి 50,000 ఇంకొకరికి సీఎం నిధి ద్వారా చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సర కాలంలో ప్రొద్దుటూరు నియోజకవర్గంలో కొన్ని కోట్ల రూపాయలు సీఎం నిధి ద్వారా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందిన పేద ప్రజలకు అందించా మన్నారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మనసున్న నాయకుడిగా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భూమిరెడ్డి వంశీధర్ రెడ్డి వరికూటి ఓబులరెడ్డి డీలర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

# అవార్డు అందుకున్న యోగా టీచర్ నారాయణరెడ్డి

పోరుమామిళ్ల రూరల్ అక్టోబర్ 3, ప్రభాతవార్త



గత 25 సంవత్సరాల నుండి పలు రకాల నిరంతర సేవలో ఉన్న ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణ రెడ్డి సంఘసేవకులు సేవలను గుర్తించిన ప్రకాశం జిల్లా మార్కాపురం పట్టణానికి చెందిన ఆదరణ వెల్ఫేర్ సొసైటీ వారు మహాత్మా గాంధీజాతీయ పురస్కారానికి ఎంపిక చేసిన విశయమ్ తెలిసిందే బి యస్ నారాయణరెడ్డి కి ఈ పురస్కారాన్ని మార్కాపురం పట్టణంలోని ప్రెస్ క్లబ్ నందు అక్టోబర్ 2 మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అవార్డ్ మేమెంటోతో ఆదివారం రాత్రి సినీ హాస్యనటులు డాక్టర్ గౌతమ్ రాజు చేతుల మీదుగా ఘన సన్మానమ్ పొందారు. ఆదరణ వెల్ఫేర్ సొసైటీ సంస్థ చైర్మన్ గొట్టెముక్కల చెన్నకేశవులు మాట్లాడుతూ బి యస్ నారా యణరెడ్డి సంఘ సేవకులు ఆర్ట్ ఆఫ్ లివింగ్ అధ్వర్యంలో చేస్తున్న సేవా కార్య క్రమాలు మార్కాపురం ప్రాంతంలో కూడా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్త సేవలు విస్త రింప చేయాలని కోరుతూ నారాయణరెడ్డి నిస్వార్ధ సేవలుఅభినందనీయమన్నారు. సమాజంలో ఇలాంటి వ్యక్తులు ఆదర్షం అన్నారు నారాయణరెడ్డిలాగా నిస్వా ర్థంగా సేవా కార్య క్రమాలు చేసేవారు సమా జానికి అవసరమన్నారు. గిద్దలూరు పట్టణంలో ఆర్ట్ ఆఫ్ లివింగ్ సభ్యులు స్నేహి తులు ఆత్మ బంధువులు అవార్డు అందుకున్నందుకు అభినందించారు. బియస్ నారాయణరెడ్డి మాట్లాడుతూ అవార్డ్ అందించిన ఆద రణ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ గొట్టె ముక్కల చెన్న కేశవులుకు ముందుగా కృతజ్ఞతలు తెలిపారు. సినీ హాస్యనటులు డాక్టర్ బి.గౌతమ్‌రాజు చేతులమీదుగా అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమములో ఆదరణ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

# 8వ వార్డులో గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రొద్దుటూరు అక్టోబర్ 3, ప్రభాతవార్త



ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 8వ వార్డులో కౌన్సిలర్ రాగుల శాంతి వైసిపి నాయకులు రాగుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో సోమవారం సంజీవనగర్‌లో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల లబ్ది తీరు తెన్ను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు లబ్ధి చేకూరిన ప్రతి కుటుంబం సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే రాచమల్లుకు ఘన స్వాగతం పలుకుతూ జగనన్న ప్రభుత్వానికి ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు. ఈ సందర్భంగా సంజీవ నగర్‌లో రోడ్లు కాలువలులేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ప్రజలు ఎమ్మెల్యే రాచమల్లు దృష్టికి తీసుకు రాగా తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే త్వరిత గతిన రోడ్లు కాలువలు నిర్మిస్తామని తెలిపారు. వార్డులోని అంగన్వాడి కేంద్రాలను పరిశీలించి వారికి కావలసిన వస తులు ఏర్పాటుకు అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైసిపి కౌన్సిలర్లు వరకూటి ఓబులరెడ్డి కమల్‌భాష జిలాని సత్యం కోఆప్షన్ సభ్యులు మల్లికార్జున యాదవ్ టౌన్ బ్యాంకు ఉపాధ్యక్షులు అక్రమ్ మహమ్మద్ గౌస్ అధ్యక్షులు ద్వార్శల భాస్కర్ రెడ్డి వైసిపి జిల్లా అధికార ప్రతినిధి పగడాల దస్తగిరి ఎమ్మార్పీఎస్ నాయకులు సుధాకర్ మాదిగ వైసిపి నాయకులు షేక్‌నూరి పాల్గొన్నారు.

# దళితుల స్మశానానికి మోక్షమెన్నడో..

కడప ఏడురోడ్లు, అక్టోబరు 3, ప్రభాతవార్త:



స్థానిక 36వ డివిజన్ కట్టకింద హరిజనవాడకు చెందిన స్మశానం గత 2 దశాబ్ధాలుగా అభివృద్ధికి నోచుకోలేదు. కార్పొరేషన్ అధికారులకు ఎన్ని సార్లు విన్నవించుకున్నా ఎటువంటి ఉపయోగం లేదన్నారు. స్మశాన స్థలమంతా కంప చెట్లు గుబురుగా ఉన్నాయి. వర్షాలు పడినప్పుడల్లా బురదమయమై ఖననం చేసేందుకు ఇబ్బందిగా ఉంటోంది. స్మశానం చుట్టూ ప్రహరీ గోడ లేని కారణంగా రాత్రి వేళల్లో కుక్కలు అక్కడే తిష్ట వేస్తున్నాయి. ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ అధికారులు దృష్టి సారించి అభివృద్ధి పనులు చేపట్టాలని స్థానిక దళిత ప్రజలు కోరుతున్నారు.

# షహరీ జమియత్ అహ్లె హదీస్ కడప నూతన కమిటీ ఎన్నిక

### – నూతన అధ్యక్షులుగా సీఎస్ ఖలీల్ బాషా

కడప ఏడురోడ్లు, అక్టోబరు 3, ప్రభాతవార్త:



నగరంలోని రామాంజనేయపురంలో ఉన్న కుబా మస్జిద్‌లో షహరీ జమి యతె అహ్లె హదీస్ కడప నూతన కమిటీ ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లాకు చెందిన రాష్ట్ర సమియతె అహ్లె హదీస్ వైస్ ప్రెసిడెంట్ షేక్ అహ్మద్, వైస్ ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ గఫార్ సమక్షంలో కడప ఎన్నికల ప్రక్రియ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన ప్రెసిడెంట్‌గా సీఎస్ ఖలీల్ బాషా సాహెబ్, సెక్రటరీ ఉమర్ రియాజ్ జామీ సాహెబ్, కోశాధికారి జనాబ్ అతావుల్లా సాహెబ్ ఖాన్, వైస్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్ సాహెబ్, వైస్ ప్రెసిడెంట్ జనాబ్ జిలాన్ బాషా సాహెబ్, జాయింట్ సెక్రటరీ జనాబ్ ఖాసీంబాషా సాహెబ్, జనాబ్ అబ్దుల్ సత్తార్ సాహెబ్, సహాయ కోశాధికారి జనాబ్ అబ్దుల్ రహీం సాహెబ్‌లను కడప నూతన కమిటీలో ఎన్నుకున్నారు.

# ఏబీవీపీ నూతన నగర కమిటీ ఎన్నిక

కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 3, ప్రభాతవార్త:



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కడప నగరం నూతన కమిటీ ఎన్నుకున్నారు. సమావేశానికి ఏపీయూఎస్ రాష్ట్ర మహా అధ్యక్షులు రాం మోహన్ నూతన కార్యవర్గాన్ని ప్రకటిం చారు. నగర కార్యదర్శిగా యశ్వంత్, సహాయ కార్యదర్శిగా అశోక్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రామ్మోహన్ ఏబీవీపీ విద్యార్థుల సమస్యలపై అనేక ఉద్యమాలు చేసిందన్నారు. విద్యార్థుల్లో జాతీయ భావాలను నింపుతూ విద్యార్థులను జాతీయ పునర్నిర్మాణంలో భాగం కావాలని పిలుపునిచ్చారు. ఎన్నిక పట్ల ఏబీవీపీ రాష్ట్ర కార్య సమితి సభ్యులు కోడూరు మల్లికార్జున మాట్లాడుతూ విద్యార్థులకు ఏ సమస్య వచ్చినా ఏబీవీపీ ముందు ఉంటుందని నిరంతరం విద్యార్థుల కోసం పోరాడే ఏకైక విద్యార్థి సంఘం ఏబీవీపీ అని అన్నారు. నగర నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలు పుతూ నగరంలో విద్యార్థుల సమస్యలు పరిష్కరిస్తూ విద్యార్థి పరిషత్ పని పెంచాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీయూఎస్ రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు, కార్యకర్తలు పవన్, హర్ష పాల్గొన్నారు.

## వీరభద్రస్వామి దేవస్థానంలో వైభవంగా దసరా ఉత్సవాలు

### ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చిన స్వామివారు

బద్వేలు అర్బన్, అక్టోబరు 03 ప్రభాతవార్త : 20,21



పట్టణంలోని శ్రీ భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి దేవస్థానంలో దసరా శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారికి వేద పండితులు ఓరుగంటి సీతారామశర్మ ఆధ్వర్యంలో అర్చకులు ప్రసాద్ (అప్పి) స్వామివారికి అభిషేకం, సహస్ర నామార్చన, పలు రకాల విశేష పూజలు నిర్వహించారు. అనంతరం రాత్రి స్వామివారి భద్రకాళీ సమేత వీరభద్రస్వామి అలంకారంలో దర్శనమిచ్చారు. భక్తులు భక్తి శ్రద్ధలతో స్వామివారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులు తీర్చుకోవడం జరిగింది. ప్రత్యేక ఉభయదాతలుగా కీ॥శే॥ దేవతి అనసూయమ్మ భర్త వెంకట సుబ్బయ్య, కుమారుడు వెంకట సుబ్బారావు, సతీమణి లలిత, పినుపోలు సునీల్ కుమార్, సతీమణి బేబి సింధూరి, మేడా రాకేష్, సతీమణి సుష్మిత కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేసినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు దేవతి సురేంద్ర, వైస్ ప్రెసిడెంట్లు తిరువీధి లక్ష్మణ్‌రావు, వడ్లపూటి నాగభూషణం, ఓబులశెట్టి సుబ్బరాయుడు, సెక్రటరి ఇమ్మడిశెట్టి సత్యనారాయణ, ట్రెజరర్ దేవతి పెద్ద మల్లిఖార్జున, జాయింట్ సెక్రటరీలు ఆంజనేయులు, సుధాకర్‌తో పాటు, భద్రకాళీ సమేత వీరభద్ర స్వామి ఆర్యవైశ్య యువజన సంఘం కమిటీ ప్రెసిడెంట్ చిన్ని సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ ప్రొద్దుటూరు సాయి కార్తీక్, సెక్రటరి గూడూరు తరుణ్, గౌరవ అధ్యక్షులు, ఫౌండర్ పత్తి సాయి పవన్, అడ్వైజర్ మిట్టా సాయి కుమార్, కొప్పరపు తరుణ్, ట్రెజరర్ ఒరుగంటి సాహస మిత్రతో పాటు పలువురు యువజన సంఘం నాయకులు, మహిళా మండలి అధ్యక్షురాలు దేవతి లక్ష్మీదేవి, వైస్ ప్రెసిడెంట్ ఇమ్మడిశెట్టి నాగమణి, సెక్రటరి తిరువీధి స్వప్న, స్పీకర్ దేవతి లలిత, జాయింట్ సెక్రటరి వడ్లపూటి విజయలక్ష్మీ, పత్తి లత, సూరే రేష్మా దేవి, మదళ్ళపల్లె శిరీష, పత్తి కళావతి, నేతి లక్ష్మీదేవి, జూటూరు కామాక్షితో పాటు పలువురు కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మదళ్ళపల్లె వాసు, ఇమ్మడిశెట్టి నరసింహారావు, యల్లనూరు వెంకట రమణ, సగళా సుబ్బరాయుడు, పేరూరు వెంకట నాగపణీంద్ర, చిన్ని శివ శ్రీనివాసులు, ఓలేటి వెంకట రమణ, చిన్ని శ్రీనివాసులుతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ ధైర్య లక్ష్మీదేవి అలంకారంలో మహాలక్ష్మీదేవి అమ్మవారు

బద్వేలు అర్బన్, అక్టోబరు 03 ప్రభాతవార్త :22,23



దసర శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా సోమవారం పట్టణంలోని పోరుమామిళ్ళ రోడ్‌లో వెలసిన మహాలక్ష్మీ దేవి అమ్మవారి ఆలయంలో వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య మహాలక్ష్మీదేవి అమ్మవారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీ ధైర్య లక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. దసరా ఉత్సవాలలో భాగంగా అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తుగా ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆలయ అధ్యక్షులు పి.వి.ఎన్.ప్రసాద్, సెక్రటరి కొలిశెట్టి ఆదినారాయణ గుప్తా (రమేష్), ట్రెజరర్ చీదెళ్ళ వెంకటసుబ్బయ్యతో పాటు మహాలక్ష్మీదేవి దేవాలయం మహిళా మండలి అధ్యక్షురాలు పత్తి రమాదేవి, సెక్రటరి కొలిశెట్టి రుక్మిణి, ట్రెజరర్ బచ్చు అనురాధతో పాటు పలువురు కమిటీ సభ్యులు, సబ్ కమిటీ సభ్యులు తెలియజేశారు. పగలు ఉభయదాతలుగా సుంకు విజయ భాస్కర్, మేడా చిన్న బ్రహ్మయ్య, గుబ్బా వెంకట సుబ్బారావు, మేడా సత్యనారాయణ, చీతిరాళ్ళ బలరామయ్య, అయ్యపు వెంకట రమణయ్య, కీ॥శే॥ జాలాది అబ్బయ్య, కుమారుడు వెంకట రమణతో పాటు రాత్రి ప్రత్యేక ఉభయదాతలుగా మెంటా మల్లిఖార్జున, సంజీవ్ కుమార్ కుటుంబ సభ్యులకు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కొలపర్తి హేమంత్ కుమార్, మాలేపాటి సురేష్, కోటా మధుసూదన్, కొలిశెట్టి మధుసూదన్‌రావు, కోటా చెంచు శ్రీధర్, ఉరిమి సురేంద్ర, జూటూరు వెంకట సుమన్, సుంకు నాగేంద్ర కుమార్, బచ్చు వెంకట లోకేష్ కుమార్, రాచపూడి ప్రవీణ్ కుమార్, తులసి వెంకటేశ్వర్లు, వెంకట సుమంత్, తుమ్మలపెంట చాణక్య మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## అలరించిన భక్తి రంజని 108 పాటల కార్యక్రమం

సంబేపల్లి, అక్టోబర్ 3ప్రభాతవార్త:



శరన్నవరాత్రి దసరా ఉత్సవాలలో భాగంగా దేవర రాయి నల్లగంగమ్మ ఆలయంలో ఏర్పాటు చేసిన భక్తి రంజనీ 108 భక్తి పాటలు కార్యక్రమం భక్తులను ఎంతో అలరించింది. సోమవారం నల్ల గంగమ్మ ఆలయంఒల మన సంస్కృతి కళా సంస్థ తిరుపతి వారిచే భక్తి రంజని పాటల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మెన్ మురళీ స్వామి, ఈవో కొండారెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మెన్ మాట్లాడుతూ అంతరించిపోతున్న సంస్కృతి సాంప్రదాయాలను వెలికి తీస్తున్న తిరుపతి మన సంస్కృతి కళా సంస్థ అధ్యక్షుడు రంగాని సహదేవ నాయుడు, కార్యదర్శి కలకట రెడ్డెప్పలను అభినందించారు. ప్రాచీన కళలు అంతరించకుండా నేటికి బ్రతికి ఉన్నాయంటే అందుకు నిదర్శనం ఇటువంటి కళాకారుల గొప్పతనమన్నారు. తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల నుండి కళాకారులు పాల్గొని భక్తి పాటలు ఆలపించారు. సంస్థ తరపున ముఖ్య అతిథులకు, కళాకారులకు దృశా ్శలువకప్పి పూలమాల వేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష కార్యదర్శులు రంగాని సహదేవ నాయుడు, కలకట రెడ్డెప్ప, గౌరవాధ్యక్షులు జానం గంగిరెడ్డి, కళాకారుడు బండి ఈశ్వర్, సర్పంచ్ అంచల రామచంద్రయ్య, ఎంపిడివో నరసింహులు, ఏఎస్ఐ వెంకట సుబ్బయ్య, భువనేశ్వరరెడ్డి, నాగరాజ స్వామి, భక్తులు,కళాకారులు పాల్గొన్నారు.



ప్రొద్దుటూరులో లక్ష్మీసమేత చెన్నకేశవస్వామి ఆలయంలో, రతనాల వేంకటేశ్వర స్వామి ఆలయంలో మహిషాసురమర్ధిని అలంకారంలో అమ్మవారు



ప్రొద్దుటూరు శివాలయంలో మహిషాసురమర్ధిని అలంకారంలో అమ్మవారు

మైదుకూరు కన్యకాపరమేశ్వరి ఆలయంలో మహిషాసురమర్ధిని అలంకారంలో అమ్మవారు

## కోదండ రామస్వామి ఆలయంలో శ్రీ వామనావతారం అలంకారం

బద్వేలు అర్బన్, అక్టోబరు 03 ప్రభాతవార్త :24,25



దసరా శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా సోమవారం పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో వెలసిన శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ అధ్యక్షులు పేర్ల జనార్ధన్‌రావు, గౌరవ అధ్యక్షులు కొండపల్లి చిన్న సుబ్బారావు, నూకల రెడ్డెయ్య, ఉపాధ్యక్షులు తులసి సుబ్రమణ్యం, సెక్రటరి గుబ్బా వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరి బచ్చు నాగేశ్వరరావు, ట్రెజరర్ కొండపల్లి సాయి కుమార్‌తో పాటు పలువురు కమిటీ సభ్యులు తెలిపారు. దసరా ఉత్సవాలలో భాగంగా వేద పండితులు తంగి పవన్ కుమార్ శర్మ, లక్ష్మీ నారాయణ శాస్త్రి ఆధ్వర్యంలో స్వామివారికి వివిధ రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీ వామనావతారము అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిచ్చారు. ప్రత్యేక ఉభయదాతలుగా యంసి ఫర్నీచర్ మదళ్ళపల్లె చిన్న సుబ్బరాజా, సతీమణి నాగలక్ష్మి, కుమారుడు సునీల్ కుమార్, సతీమణి లక్ష్మీజ్యోతి, కిరణ్ కుమార్, సతీమణి సరిత కుటుంబ సభ్యులతో పాటు పబ్బతి చంద్రశేఖర్, సతీమణి వసంత లక్ష్మీ కుటుంబ సభ్యులతో పాటు పలువురు ఉభయదాతల కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో వివిధ రకాల ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు సగళ నాగరాజ, యలకంటి సుబ్బరాయుడు, పబ్బతి చక్రపాణి, బ్రహ్మదండు వెంకటసుబ్బయ్య, చాటకొండు సుబ్బారావు, తోటంశెట్టి సతీష్, గొంట్లా శ్రీనివాసులు, మాకం వెంకట మధుబాబు, వల్లంకొండు సత్యనారాయణ, మదళ్ళపల్లె సత్యం, జూటూరు సురేష్ బాబుతో పాటు పలువురు భక్తులు పాల్గొన్నారు.

## బిందె సేవలో పుర వీధులలో దర్శనమిచ్చిన అమ్మవారు

బద్వేలు అర్బన్, అక్టోబరు 03 ప్రభాతవార్త :



దసరా శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా సోమవారం బిందె సేవలో శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవి అమ్మవారు పుర వీధులలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆర్యవైశ్య యువజన సంఘం కమిటీ సభ్యులు గుబ్బా వెంకట సుబ్బయ్య, ఓలేటి సురేంద్ర, గొంట్లా సత్యం, గ్రంధి నాగార్జున, మేధాహళ్ళు భార్గవ్, సుదర్శన్, కొలపర్తి శివరామకృష్ణ, దుద్యాల సత్యం, పత్తి రాజాగారి శ్రీనివాసులు, బచ్చు సందీప్, సత్తారు వెంకటసుబ్బయ్యతో పాటు పలువురు భక్తులు వాసవీ మాతాను బిందె సేవలో భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. పలువురు మహిళలు అమ్మవారికి అడుగడుగునా మంచినీటితో వారుపోసి కాయా కర్పూరం సమర్పించుకొని తమ భక్తిని చాటుకున్నారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో ఉండేందుకే క్యాంప్ ఆఫీసు

రామాపురం, అక్టోబర్ 3ప్రభాతవార్త:



ప్రజలకు నియోజకవర్గ కార్యకర్తలకు మరింతగా అందుబాటులో ఉండి సేవలందించిందుకే మండల కేంద్రంలో క్యాంప్ ఆఫీసు ఏర్పాటు చేసినట్లు మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల కేంద్రంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 5వ తేదీన మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తమ స్వగ్రామం ఎర్రంరెడ్డిగారి పల్లి మారుమూల ప్రాంతం కావడంతో నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు, శాసన సభ్యులు శ్రీకాంత్‌రెడ్డిని కలవడానికి కొంత ఇబ్బంది పడుతున్నారని అందరికీ అందుబాటులో ఉండేందుకు మండల కేంద్రంలో క్యాంప్ ఆఫీస్ ఏర్పాటు చేసి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలనే సంకల్పంతో క్యాంప్ ఆఫీసు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇకపై కార్యకర్తలు ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా క్యాంప్ ఆఫీస్ వద్ద కలిసి తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావచ్చన్నారు. 5వ తేదీన ఆఫీసు ప్రారంభోత్సవానికి నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్ సిపి కన్వీనర్, మాజీ ఎంపిపి జనార్ధన్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, జడ్పీటిసి మాసన వెంకటరమణ, కర్ణపు విశ్వనాథ్‌రెడ్డి, వైఎస్సార్ సిపి రాష్ట్ర యువజన విభాగం కన్వీనర్ వెంకటసుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు, సర్పంచ్‌లు నాగభూషణ్‌రెడ్డి, వెంకటరెడ్డి, మునీర్ బాషా, సింగల్ విండో అధ్యక్షుడు ఆదినారాయణరెడ్డి, ఆదిరెడ్డి, గోపాల్‌రెడ్డి , ఎస్సీ సెల్ నాయకులు శివశంకర్, చెంద్రాయుడు పాల్గొన్నారు.

## వరదల్లో కొట్టుకుపోయిన మండపల్లె ఈద్గా అభివృద్ధికి ఆకేపాటి హామీ

రాజంపేట అర్బన్, అక్టోబరు 3 ప్రభాతవార్త



మండలంలోని మండపల్లె ఈద్గా అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని జడ్పి ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం గత యేడాది వరదలు సంభవించినప్పుడు మండపల్లె ఈద్గా ప్రహరీగోడ కొట్టుకుపోయిందని మైనార్టీలు చెప్పడంతో ఆ ప్రాంతాన్ని ఆకేపాటి సందర్శించారు. మైనార్టీ నేతలతో మాట్లాడారు. జడ్పి నిధులతో ఈద్గా వద్ద ప్రహరీగోడ నిర్మించి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు మైనార్టీ నేతలు ఆకేపాటికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ హరి, నరసయ్య, హరిబాబు, బిల్లా నరేష్, సుధాకర్, పలువురు మైనార్టీ నేతలు పాల్గొన్నారు.

## శరభ... శరభ...

## జయ జయ జయహే మహిషాసురమర్ధిని

### రాజంపేటలో ఘనంగా దుర్గాష్టమి వేడుకలు

రాజంపేట అర్బన్, అక్టోబరు 3 ప్రభాతవార్త



రాజంపేట పట్టణంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం దుర్గాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. దసరా ఉత్సవాల్లో అతి ముఖ్యమైన దుర్గాష్టమిని పురస్కరించుకొని అమ్మవారిశాల, సాధుకామాక్షమ్మ, వీరచౌడేశ్వరి ఆలయాల్లో హోమాలు, శ్రీచక్రాన్ని ముక్కుతో ప్రతిష్ఠించి మహిషాసురమర్ధిని అలంకార గ్రామోత్సవాన్ని గర్భగుడి చుట్టూ ఊరేగించారు. శ్రీచక్రంలో అమ్మవారికి గుమ్మడికాయ కొట్టి చెడును వదించి మంచిని గెలిపించాలని కోరుతూ ప్రత్యేక పూజలు, సాంప్రదాయ కార్యక్రమాలను నిర్వహించారు. మహిషాసురమర్ధిని అలంకారం సందర్భంగా ఆయా ఆలయాల్లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయా సామాజికవర్గాలవారు మాత్రమే పాల్గొన్నారు. మహిషాసురమర్ధని అలంకారం భక్తులను అలరింపజేసింది. అనంతరం అమ్మవారిశాలలో దుర్గాష్టమిని పురస్కరించుకొని గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఆర్యవైశ్య సోదరులు భక్తిశ్రద్ధలతో ఊరేగింపులో పాల్గొన్నారు.

## మహిషాసుర మర్దిని అలంకారంలో కన్యకాపరమేశ్వరి

చిన్నమండెం, అక్టోబర్ 3ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ఆర్యవైశ్య బజారులో వెలసిన కన్యకాపరమేశ ్వరి అమ్మవారు సోమవారం మహిషాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శరన్నవరాత్రి ఉత్సవాలు 8వ రోజు మహిషాసుర మర్దిని అలంకారంలో అమ్మవారిని వివిధ పుష్పాలతో అర్చకులు భక్తులు తీర్చిదిద్దారు. అమ్మవారికి కొబ్బరికాయలు కొట్టి మొక్కుకొన్నారు. అంగరంగ వైభవంగా ప్రారంభమైన ఉత్సవాలు 6వ తేదీ వరకు జరగనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారి విశిష్టతను పూజా భక్తులకు వివరించారు. అనంతరం పూజారి కేశవస్వామి తీర్థప్రసాదాలు పంచిపెట్టారు.

## మహిషాసుర మర్దిని అలంకారంలో శ్రీశ్రీశ్రీ దుర్గా మాతాజీ

రామాపురం, అక్టోబర్ 3ప్రభాతవార్త:



దసరా ఉత్సవాల్లో భాగంగా మండలంలోని శ్రీ దర్బార్ సాయి నగరంలో శ్రీశ్రీ దుర్గా మాతాజీ మహిషాసుర మర్దిని అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అదే విధంగా నీలకంఠరావుపేట గ్రామంలోని కన్యకా పరమేశ్వరి దేవాలయంలో అమ్మవారు భక్తులకు మహిషాసుర మర్దిని అలంకారంలో దర్శనం ఇచ్చారు. తదనంతరం గుండ ప్రవేశం చేసి కోష్మాండ బలిని అమ్మవారికి సమర్పించారు. అమ్మవారిని దర్శించుకొనుటకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు తండోపతండాలుగా అక్కడికి చేరుకొని అమ్మవారి కృపాకటాక్షం పొందారు.

## అమ్మవారిని దర్శించుకొంటున్న భక్తులు

### అసర్ల గంగమ్మకు ప్రత్యేక పూజలు

గాలివీడు, అక్టోబర్ 3ప్రభాతవార్త:



మండలంలోని గాలివీడు గ్రామ పంచాయతీ బలిజపల్లె, నడిమి పల్లె మధ్య పవిత్ర కుషావతి నదీ తీరాన వెలసిన శ్రీ అసర్ల గంగమ్మకు వేద పండితులు ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. శరన్నవరా త్రులలో భాగంగా అమ్మవారు 8వ రోజు దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారు దర్శనం కోసం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ విజయ దశమి రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉదయం 9 గంటలు నుంచి సాయంత్రం వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తాదులు పూజా కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

## దుర్గమ్మకు ప్రత్యేక పూజలు

వీరబల్లి, అక్టోబర్ 3ప్రభాతవార్త:



వీరబల్లి మండల కేంద్రంలో సబ్ స్టేషన్ సమీపంలో వెలసిన దుర్గమ్మ గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదే విధంగా భక్తులకు, ప్రజలకు అన్నదానం, ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలు స్థానిక వైసిపి నాయకులు, ఎంపిపి గాలివీటి రాజేంద్రనాథ్‌రెడ్డి, యువనాయకులు మదన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. దసరా సందర్భంగా గత వారం రోజులుగా దుర్గమ్మ గుడి దగ్గర అన్నదానం, ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలను దుర్గమ్మ దేవత చల్లగా చూడాలని, ప్రజలందరూ సంతోషంగా దసరా పండుగరోజు గుడి దగ్గర ప్రత్యేక పూజలు, అన్నదానం ఉంటుందన్నారు. కావున మండలంలోని ప్రజలు భక్తులు విరిగా పాల్గొని విజయదశమిని విజయవంతం చేయాలని వారు కోరారు.

## దుర్గదేవి అలంకారంలో నల్లగంగమ్మ తల్లి

సంబేపల్లి, అక్టోబర్ 3ప్రభాతవార్త:



ఆదిపరాశక్తి దేవదాయ నల్లగంగమ్మ తల్లి సోమవారం దుర్గదేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 8వ రోజు ధర్మకర్త మండలి ఛైర్మెన్ మునగా స్వామి, కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆలయ ఈవో కొండారెడ్డి పర్యవేక్షణలో దసరా ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయంలో హోమాలును నిర్వహించారు. హోమంలో విశేషంగా భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంచల రామచంద్ర, ధనుంజయరెడ్డి, నల్లగంగమ్మ తల్లి స్టోన్ క్రషర్ అధినేత శ్రీనివాసులు, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దసరా శరన్నవరాత్ర ఉత్సవాలు

బ్రహ్మంగారి మఠం, అక్టోబరు 03 ప్రభాతవార్త :



మండల కేంద్రంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానం నందు ఎనిమిదవ రోజు సోమవారం జగన్మాత శ్రీ వాసవీ అమ్మవారు శ్రీ మహిషాసుర మర్ధినీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బన్నూరు కృష్ణమూర్తి తెలిపారు. ఈ దసరా మహోత్సవాలు ప్రారంభమైనప్పటి నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు, హోమాలు, వివిధ రకాల కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆయన తెలిపారు. శ్రీ వాసవీ అమ్మవారికి పురిమి శ్రీనివాసులు, వరలక్ష్మి (కడప) దంపతులు సారె సమర్పించారు. ఈ ఉత్సవాలలో మండల వ్యాప్తంగా అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కగలరని ఆర్యవైశ్య సంఘం సభ్యులు ముచ్చర్ల శేషయ్య, సుంకు సురేష్ బాబు, అయ్యపు సురేష్ బాబు, దుగ్గిశెట్టి వెంకటేశ్వర్లు, మాకం సుధాకర్, పబ్బతి నాగేశ్వరరావు, సుంకు నాగేశ్వరరావు, మునగా వెంకటేశ్వర్లు తదితర ఆర్యవైశ్య సంఘం సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రైలుకింద పడి మృతిచెందిన యువకుడు

రైల్వేకోడూరు రూరల్, అక్టోబరు 3 ప్రభాతవార్త: ఆర్‌కెడి3

రైల్వేకోడూరు మండలంలోని చందనపు తోపు సమీపంలో ఒక యువకుడు సోమవారం సాయంత్రం రైలు కిందపడి మృతిచెందిన సంఘటన స్థాని కులు గుర్తించారు. ఈ సంద ర్భంగా స్థానికుల కథనం మేర కు మృతిచెందిన యువకుడు ప్రమాదవశాత్తు కింద పడ్డారా లేక హత్యచేసి పడవే శారా అన్న కోణంలో అనుమానాలు రేకెత్తిస్తున్నాయి. యువకుడు లేత వయస్సు కలిగిన వారని, గుర్తించేందుకు వీలులేకుండా సంఘటనలో మృతిచెంది పడి ఉన్నాడని గుర్తించారు. మృతుడు వయస్సు 23 నుంచి 25 లోపల ఉంటుందని వారు తెలిపారు. ఏది ఏమైనప్పటికి మృతుడిది హత్య, ఆత్మహత్య లేక ప్రమాదవశాత్తు కిందపడి మరణించాడా అన్న కోణంలో విచారణ చేపట్టాల్సిన అవసరం ఉంది. దీనిపై సమాచారాన్ని రేణిగుంట రైల్వే పోలీసుఅధికారులకు తెలియజేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని పోలీసులు పేర్కొన్నారు.

## కొత్తపేటలో కాళీమాత అవతారంలో అమ్మవారు

రాయచోటి, అక్టోబర్ 3ప్రభాతవార్త:

రాయచోటి పట్టణం కొత్తపేటలో సోమవారం దసరా ఉత్సవాల్లో భాగంగా కాళీమాత అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. పట్టణ ప్రజలు కాళీమాత అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు.

## దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు



బద్వేలు, అక్టోబర్ 3 ప్రభాతవార్త

అనఘాదేవి సమేత దత్తాత్రేయ స్వామి ఆలయంలో దుర్గాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమంలలో ఉభయదాతలు సునీల్‌కుమార్, కామాక్షి, శివ రామిరెడ్డి, అనూరాధేశ్వరి, రామకృష్ణారెడ్డి చంద్రుడు, జ్యోతిలు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.

## మీ విమర్శలే మిమ్మల్ని నిలువునాముంచుతాయి : వెంకటరమణ

పెద్దమండ్యం అక్టోబర్ 3 ప్రభాతవార్త



విలేకర్లసమావేశంలో మాట్లాడుతున్న మండల అధ్యక్షుడు వెంకటరమణ

వైసీపీవినాయకుల విమర్శలే మీ పార్టీని నిలువునా ముంచుతాయని తెలుగుదేశం మండల అధ్యక్షుడు జివెంకటరమణ అన్నారు. సోమవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. భయపెట్టి, బెదిరించి, దౌర్జన్యాలతో అడ్డదారిలో పదవులు దక్కించుకునేమీరా మా పార్టీ నేతలను విమర్శించడం సిగ్గుచేటన్నారు. శంకర్ అధికారంలో ఉన్నప్పుడే 2వేల కోట్లతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన విషయం ప్రజలకు తెలుసని ఎస్టీసెల్ అధ్యక్షుడు చిన్నింటి మనోహర్‌అన్నారు. మీఅరాచక పరిపాలనను అంత మొందించే రోజు దగ్గరలోనే వుందని ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. మా ప్రభుత్వంలో వేసిన ఎల్ఈడిలైట్లు మరమ్మత్తుచేయలేని పరిస్థితి మీది. మీరా మమ్మల్ని విమర్శించేదని రాష్ట్రకార్యదర్శి బోడెంబానుయాదవ్ అన్నారు. మమ్మల్నిగాని మా పార్టీ నాయకులనుగాని విమర్శిస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారు ఖబర్దార్ జాగ్రత్తగా మసలుకోవాలని మూకుమ్మడిగా టిడిపి కార్యకర్తలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోటిడిపి నాయకులు శ్రీనివాసులు, మయీ, గంగాధర, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త చంద్రయ్యకు అండగా ఉంటాం

### టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు ఆర్. శ్రీనివాసుల రెడ్డి

ప్రొద్దుటూరు, అక్టోబర్ 3 ప్రభాతవార్త :



ప్రొద్దుటూరులో ఇటీవల ఎగ్జిబిషన్ వివాదంలో పోలీసుల కు టిడిపి కార్యకర్తలకు జరిగిన తోపులాటలో టిడిపి సోషల్ మీడియాలో పనిచేస్తున్న పందింటి చంద్రయ్య కాలు విరిగి గాయపడిన సంగతి తెలుసుకున్న కడప పార్లమెంటు అభ్యర్థి పోలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాస్ రెడ్డి ఆయన నివాసం చేరుకొని పరామర్శించారు ఈ సందర్భంగా పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కార్యకర్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసా అందించారు ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి జియావుద్దీన్ చాపాడు మండలం ఎస్సి అధ్యక్షుడు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మధుర మీనాక్షి దేవి అలంకారంలో లక్ష్మీదేవి అమ్మవారి

### ప్రత్యేక పూజలో పాల్గొన్న వైసీపీ నాయకులు శ్రీకాంత్ రెడ్డి

బద్వేలు రూరల్, అక్టోబరు 03 ప్రభాతవార్త :



దసర శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా మండల పరిధిలోని చింతలచెరువు పంచాయతీ బయనపల్లె గ్రామంలో లక్ష్మీదేవి అమ్మవారు మధుర మీనాక్షి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా వైసీపీ యువజన విభాగం జిల్లా నాయకులు నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి కుంకుమార్చన కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి దంపతులు పాల్గొన్నారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి, ఆలయ నిర్వాహకులు మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన లక్ష్మీదేవి అమ్మవారి ఆలయంలో దసరా శరన్నరాత్ర ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు బాల త్రిపుర సుందరీ దేవి, రెండవ రోజు గాయత్రీ దేవి, మూడవ రోజు అన్నపూర్ణాదేవి, నాలుగవ రోజు లలితా సుందరి దేవి, ఐదవ రోజు సరస్వతీ దేవి, ఆరవ రోజు లక్ష్మీదేవి, ఏడవ రోజు మధుర మీనాక్షి దేవి అలంకారాలతో అమ్మవారికి విశేష పూజలను వైభవోపేతంగా కన్నుల పండువగా నిర్వహించడం జరిగిందని, భక్తులతో గణపతి పూజ, కుంకుమార్చనతో పాటు అమ్మవారికి పలు రకాల విశేష పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. అమ్మవారి సన్నిధికి విచ్చేసిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. గ్రామంలో ఆదివారం నాగిరెడ్డి చిన్న సుబ్బారెడ్డి, సరోజనమ్మ, నాగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి సతీమణి లావణ్యారెడ్డి, సూర్య అభినవ్ రెడ్డి, గృహితిక, కీ॥శే॥ గాజులపల్లి జయరామిరెడ్డి, లక్ష్మమ్మ కుమారులు కీ॥శే॥ రవీంద్ర రెడ్డి, సతీమణి శైలజ కుమారుడు రవి ప్రతాప్ రెడ్డి, కుమార్తె స్పందన రెడ్డి, విజయ నరసింహారెడ్డి, ప్రసన్న, వీరి కుమారుడు అమృత్ నరసింహారెడ్డి, కుమార్తె జ్ఞాపిక రెడ్డి, కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు, వాకా బ్రదర్స్ దంపతులు, సిరిపిరెడ్డి రమణారెడ్డి, రమాదేవి కుటుంబ సభ్యులు, ఆదూరి నాగిరెడ్డి కుటుంబ సభ్యులు, నాగిరెడ్డి సుబ్బారెడ్డి దంపతులు, నాగిరెడ్డి భాస్కర్ రెడ్డి దంపతులు మరియు గాజులపల్లి జయసుబ్బారెడ్డి దంపతులు, ఆలయ అర్చకులు అన్నదాన వెంకట నాగ ప్రసాద్, అమ్మవారికి ప్రతి రోజూ అలంకారం నిర్వహిస్తున్న సుధ, గ్రామ ప్రజలు అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి సన్నిధికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

వార్త



ప్రభాతవార్త న్యూస్ నెట్‌వర్క్

విలేకర్లు కావలెను

తెలుగు దినపత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న వార్త దినపత్రిక నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువకులు కావలెను

కావలసిన సెంటర్లు

వైఎస్ఆర్ జిల్లా : కడప, చెన్నూరు, ఖాజీపేట, వేముల, సింహాద్రిపురం, తొండూరు, కమలాపురం,

అన్నమయ్య జిల్లా : మదనపల్లె టౌన్, బి.కొత్తకోట రూరల్, నిమ్మనపల్లె, రామసముద్రం. సంప్రదించు నెం.9848997136

ఇంటర్వ్యూ తేది : 06-10-2022

మీ పూర్తి బయోడేటాతో క్రింది చిరునామాలో సంప్రదించలరు

వార్త కార్యాలయం, మారుతీనగర్, కడప. సెల్ : 9491490468, .